నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 10 అక్టోబర్ 2023 | www.navatelangana.com

వైకుంటపురం ఆలయ ప్రాంగణంలో సీసీరోడ్లు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంఠపురం శ్రీ మహాలక్ష్మి గోదా సమేత వేంకటేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో రూ.85 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కందాడై వరదాచార్యులు పర్యవేక్షణలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎస్ హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ముందుగా శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో చింతా ప్రభాకర్‌ను శ్రీమాన్ వరదాచార్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయ లక్ష్మి రవి, మున్సిపల్ కమిషనర్ సుజాత, మాజీ సీడీసీ చైర్మెన్ శంకరి విజయేందర్ రెడ్డి, బీఆరెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల నర్సింలు, జలేందర్, విష్ణువర్ధన్, శ్రీరాం వెంకట్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో దొంగలు..



నవతెలంగాణ-మిరుదొడ్డి

అంగన్వాడీ కేంద్రంలో దొంగలు పడి లూటీ చేశారు. చిన్నారులకు పెట్టె పౌష్టికాహారంతో పాటు ప్లేట్లు, గిన్నెలు కూడా దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గత రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. రోజు మాదిరిగానే శనివారం అంగన్వాడి కేంద్రానికి తాళం వేసి వెళ్లామని.. సోమవారం ఉదయం పాఠశాల తెరవడానికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉన్నదని అంగన్వాడి టీచర్ రేణుక తెలిపారు. వెంటనే అంగన్వాడి కేంద్రంలోకి వెళ్లి చూసేసరికి చిన్నారులకు సంబంధించిన గుడ్లు, పాలు, పప్పులతో పాటు ప్లేట్లు, గ్లాసులను దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. వెంటనే స్థానికులతో పాటు పోలీసులకు సమాచారం అందజేశామన్నారు.

ఎన్నికల నగారా



- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- నవంబర్ 3న నోటిఫికేషన్ జారీ
- అదే రోజు నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ 13న నామినేషన్ల పరిశీలన.. 15న ఉపసంహరణ
- నవంబర్ 30న ఎన్నికలు.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు

రాష్ట్ర ఎన్నికల నగారా మోగింది. సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన షెడ్యూల్ వివరాల్ని అధికారులు వెల్లడించారు. ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3న రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను జారీ చేయనుంది. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలోని 11 అంసెబ్లీ నియోకవర్గాల్లోనూ ఎన్నికల షెడ్యూల్ వేడిపుట్టించింది. రాజకీయ పార్టీలు సైతం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. షెడ్యూల్ విడుదలైన సమయం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రానుంది. దీంతో రాజకీయ వాతావరణం మారింది. అధికార యంత్రాంగం పని తీరు కూడా మారనుంది. ప్రతిదీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పరిధిలోకి రావడంతో అంతా గప్‌చుప్ అన్నట్లుగా మారింది. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం పూర్తిగా ఎన్నికల విధుల్లోనే ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఆయా నియోజవర్గాల్లో ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించారు. కలెక్టర్లు, ఎస్పీలు అధికారుల్ని అప్రమత్తం చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు.

11 నియోజకవర్గాలు... 24.79 లక్షల ఓటర్లు

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో 11 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిల్లో 24,79056 మంది ఓటర్లన్నారు. వీరిలో మహిళలు 1245828 మంది ఉండగా పురుషులు 1233016 మంది, ఇతరులు 212 మంది ఓటర్లున్నారు. జిల్లా వారిగా చూస్తే సంగారెడ్డి జిల్లాలో ఐదు నియోకవర్గాలున్నాయి. పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్‌లో కలిపి మహిళా ఓటర్లు 672757 మంది, పురుషులు 683076 మంది, ఇతరులు 125 కలిపి 1355958 మంది ఓటర్లున్నారు. మెదక్ జిల్లాలో నర్సాపూర్, మెదక్ రెండు నియోజకవర్గాలున్నాయి. వీటిల్లో 434275 మంది ఓటర్లున్నారు. వీరిలో మహిళలు 224337 మంది, పురుషులు 209927 మంది, ఇతరులు 11 మంది ఓటర్లున్నారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాలున్నాయి. వీటిల్లో 688823 మంది ఓటర్లున్నారు. వీరిలో మహిళలు 348734 మంది, పురుషులు 340013 మంది, ఇతరులు 76 మంది ఓటర్లున్నారు.

షెడ్యూల్ ఇలా...

రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నవంబర్ 3న రాష్ట్ర ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఆ రోజు నుంచే ఎన్నికల ప్రక్రియ షురూ అవనుంది. నవంబర్ 3 నుంచి 10 వరకు ఆయా నియోజకవర్గాల వారిగా అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారులుగా ఆర్డీఓలు ఉంటారు. ఆర్డీఓ కార్యాలయాల్లోనే ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. నవంబర్ 13 నామినేషన్ల పరశీలన చేస్తారు. నవంబర్ 15న నామినేషన్ల ఉపసంహారణకు అవకాశముంది. నామినేషన్ల ప్రక్రియంతా పూర్తవ్వగానే నవంబర్ 30న రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దశలో ఎన్నికలు జరుగతాయి. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. ఆ తర్వాత డిసెంబర్ 5తో ఎన్నికల కోడ్ ముగిసిపోనుంది.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం..

ఎన్నికలు ఏ వేళ వచ్చినా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట కలెక్టర్లు, పోలీసు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. 11 నియోజకవర్గాల వారీగా ఓటర్లు జాబితాలు సిద్ధం చేశారు. మహిళా, పురుష, థర్డ్ జండర్ ఓటర్లు వివరాలతో పాటు 18 నుంచి 21 ఏళ్ల వయసున్న యంగ్ ఓటర్లు, 22 నుంచి 29 ఏళ్లున్న యువ ఓటర్లు, 80 ఏళ్లకు పైబడిన ఓటర్లను కూడా వేర్వేరుగా గుర్తించారు.వేయిజనాభాకు 676కు పైగా ఓటర్లు ఉండేట్లు, ప్రతి వెయ్యి మం ది ఓటర్లలో 985 మంది మహిళా ఓటర్లున్నట్లు గుర్తిం చా రు. నియోజకవర్గాల వారిగా పోలింగ్ కేంద్రాలను గుర్తిం చి సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. ఈవీ ఎంలను తనిఖీ చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ప్రతి నియోజకవర్గంలో ఆర్డీఓ రిటర్నింగ్ అధికారిగా ఉంటారు. ఆయనతో పాటు ఫ్లైయింగ్ స్కా డ్స్, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు, అభ్యర్థుల వ్యయాల్ని అంచనా వేసేందుకు ప్రత్యేక పరిశీలకులు, నిబంధనావళి ఉల్లంఘనపై పిర్యాదు, పరిష్కారాల కోసం ప్రత్యేక విభాగం, మీడియా సెల్ ఇలా అనేకమంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

ఎన్నికల షెడ్యూల్ రావడంతో డిసెంబర్ 5 వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉండనుంది. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల్ని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించకూడదు. ప్రభుత్వ కార్యాలయాలు, గెస్ట్ హౌస్‌లు, గోదాములు, మైదానాలు, క్రీడా ప్రాంగణాలు, స్కూల్స్, కళాశాలలన్నీ ఎన్నికల పరిధిలోకి వస్తాయి. వీటిని అనుమతుల్లేకుండా రాజకీయ ప్రచారాలకు ఉపయోగించకూడదు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రభుత్వ, ప్రయివేట్ ప్రకటనలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించాలి. వాటిని పెడితే అభ్యర్థుల ఖర్చుల కింద జమచేయనున్నారు. ప్రయివేట్ భవనాలు, కార్యాలయాల వద్ద కూడా అనుమతి లేకుండా గోడ రాతలు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, జెండాలు, తోరణాలు పెట్టకూడదు. కర పత్రాలు, బ్యానర్లు, పోస్టర్లు, జెండాలు ఇతర ఏ వస్తువుల్ని ముద్రించినా ప్రచురణ కర్త, ప్రింటర్స్ పేరు విధిగా ఉండాలి. ప్రభుత్వ వాహనాలు, భవనాల్ని ప్రజా ప్రతినిధులు, అభ్యర్థులు ఉపయోగించకూడదు. లైసెన్స్‌డ్ ఆయుధాలు కల్గి ఉన్న వాళ్లు వెంటనే పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలి. మసీదులు, దేవాలయాలు, చర్చీల వద్ద ఎన్నికల ప్రచారాలు నిషేదం.మత, కులపరమైన విద్వేశాలు నింపే ప్రసంగాలు చేయకూడదు. కొత్త పథకాల ప్రకటన, నిధులు మంజూరు కూడా చేయకూడదు. ఓటర్లను బెదిరించడం, మభ్యపె ట్టడం, ప్రలోభాలకు గురిచేయడం, ఓటు వేయకుండా ఆటం కపర్చడం వంటివి కూడా ఈసీ సీరియస్‌గా పరిగణించనుంది.



కంపెనీ బస్సు ఢీకొని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి మృతి

- మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని రుస్తుంపేట గ్రామస్తుల ధర్నా, రాస్తారోకో



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్ళే ప్రధాన రహదారిలో గల కొండాపూర్ బస్‌స్టాప్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న ఓ కంపెనీ బస్సు, బైక్‌లు ఢీకొట్టుకోగా.. బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామానికి చెందిన ఎరుకలి దుర్గాప్రసాద్(22) బైక్‌పై వెళ్తుండగా కొండాపూర్ బస్‌స్టాప్ సమీపంలో ఎదురుగా వస్తున్న అరబిందో కంపెనీ బస్సు ఢీకొట్టింది. దీంతో దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ రుస్తుంపేట గ్రామస్తుల, మృతుడి కుటుంబ సభ్యులు నర్సాపూర్ పట్టణంలోని ఐబి బస్‌స్టాప్ వద్ద ధర్నా నిర్వహించి.. రోడ్డుపై బైఠాయించారు. ప్రమాదానికి కారణమైన అరబిందో యాజమాన్యం మృతుడిని ఆదుకోవాలని నినాదాలు చేశారు. అటువైపుగా వెళ్తున్న ఎమ్మెల్యే మదన రెడ్డి విషయాన్ని తెలుసుకొని ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబీకులను ఓదార్చారు. అనంతరం అరబిందో యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి.. న్యాయం చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ.. ఆందోళనకారులు అరబిందో యాజమాన్యం వచ్చేదాకా ధర్నాను కొనసాగిస్తామని బైఠాయించారు. విషయాన్ని తెలుసుకున్న సీఐ షేక్ లాల్ మదర్ సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి.. బాధిత కుటుంబానికి న్యాయం చేయిస్తామని నచ్చజెప్పడంతో.. ఆందోళన విరమించారు.



దిగ్వాల్ రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య మాట్లాడుతూ.. దిగ్వాల్ గ్రామంలోని సర్వే నంబర్ 65లో గల 498 ఎకరాల భూమిలో 130 ఎకరాలను 1954 నుంచి రైతులు సాగు చేసుకుంటు న్నారన్నారు. సుమారు 200 ఎకరాల వరకు ఫారెస్ట్ కింద ఉందన్నారు. మిగతా భూమికి 2003లో అప్పటి ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదగా పట్టా సర్టిఫికెట్లను కొంతమంది రైతులకు ఇచ్చారన్నారు. అయితే ప్రస్తుతం ఫారెస్ట్ పేరుతో రైతులు వాస్తవంగా సాగు చేసుకుంటున్న మొత్తం భూమిని ఆన్లైన్‌లో రైతుల పేరు మీద నుంచి తొలగించారన్నారు. ఈ విషయమై రైతులు కొన్నేండ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా.. సమస్యను పరిష్కరించడం లేదన్నారు. వెంటనే జిల్లా యంత్రాంగం సంబంధిత మండల తహసీల్దార్ స్పందించి దిగ్వాల్ గ్రామంలో వాస్తవంగా కబ్జాలో ఉన్న సాగుదారులందరికీ ఆన్లైన్లో పేర్లు నమోదు చేసి వెంటనే పట్టా పాస్ బుక్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రత్నం, శ్రీను, గ్రామ నాయకుడు దేవయ్య, క్రీస్తు దాసు, గ్రామ రైతులు మాణిక్యమ్మ, రాములు, సత్యమ్మ, నరసింహు లు, మరియమ్మ, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఇండోర్ స్టేడియం కోసం ఆమరణ నిరాహార దీక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం, 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఆమరణ నిరాహార దీక్ష నిర్వహిం చారు. దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. కాగా దీక్ష చేస్తున్న నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మంజీరా క్లబ్ అధ్యక్షులు మానయ్య మాట్లాడుతూ.. దీక్ష చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ స్టేడియం అధ్వాన స్థితిలో ఉన్న దని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టేడియాన్ని ఆధునీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 400 మీటర్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ క్రీడాం గానికి సంబంధించిన కోచ్‌లను నియమించాలన్నారు. అకాడమీలను ఏర్పాటు చేయా లని కోరారు. జిల్లాలో క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. క్రీడలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని.. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంజీరా స్పోర్ట్స్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విట్టల్, సభ్యులు శ్రీనివాస్ కులకర్ణి, నవాజుద్దీన్, మల్లయ్య, నవీన్ చంద్, సంగయ్య, శంకరయ్య, సత్యనారాయణ గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ కిట్, బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాక్‌పూర్ గ్రామంలో స్పోర్ట్స్ కిట్టు, బతుకమ్మ చీరలను సర్పంచ్ల ఫోరం మద్దూరు మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి లబ్దిదారులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీధర్ గౌడ్ వార్డు సభ్యులు రైతు కోఆర్డినేటర్ ఐలయ్య, గ్రామ యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా బీఆర్ఎస్

- ఇప్పటికే మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు
- పెన్షన్ విషయంలో తీపి కబురు వింటారు
- మహిళా సమైక్య భవన ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఎంతో కృషి చేస్తున్నదని.. ఇప్పటికే మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని ఆర్థిక వైద్యారోగ్యం శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్ది పేట అర్బన్ మండలం మిట్టపల్లి, ఎల్లుపల్లి గ్రామాల మధ్యలో నిర్మించిన మహిళ జిల్లా సమైక్య భవనాన్ని, వృద్ధాశ్రమాన్ని, దుర్గాబాయి దేశ్ముఖ్ వికాస కేంద్రాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన జిల్లాలో ఇన్ని హంగులతో ఇంత పెద్దగా నిర్మించిన మహిళా సమైక్య భవనం మరెక్కడా లేదన్నారు. భవనం కోసం ఇప్పటికే చాలా నిధులు మంజూరు చేసుకున్నామని.. ఇంకా సామాగ్రి కోసం పది లక్షల రూపాయలను కూడా మంజూరు చేయనున్నట్టు తెలిపారు. వృద్దులను ప్రేమగా చూసుకోవడానికి వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే పెన్షన్ రేషన్ బియ్యం ఇస్తూ వృద్ధులకు అండగా నిలుస్తున్నారన్నారు. అనాధ పిల్లల కోసం వికాస కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. మహిళల



కోసం నియోజకవర్గంలో ఇప్పటికే ఆరు కార్యక్రమాలు చేపట్టామని మహిళ జిల్లా సమైక్య భవనంతో మహిళల అభివృద్ధిని ఇంకా బలోపేతం చేయడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేయనిది ఈ తొమ్మిదేండ్ల పాలనలో బీఆర్ఎస్ చేసి చూపించిందన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌నే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పిడి జయదేవ్, సుడా చైర్మెన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ సవితాప్రవీణ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జయ శ్రీ రమేష్, డిపిఎం, ఏపీఎం, మహిళా సమైక్య సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇర్కోడ్‌లో యూనియన్ బ్యాంకు ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని ఇర్కోడు గ్రామంలో యూనియన్ బ్యాంకును సుడా చైర్మెన్ రవీందర్‌రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇర్కోడ్‌లో యూనియన్ బ్యాంకు రావడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. ఈ గ్రామం, చుట్టూ పక్కల రైతులు, గ్రామస్తులంతా గతంలో క్రాప్ లోన్, బ్యాంకు సంబంధిత ఏ చిన్న పనులకైనా టౌన్ వెళ్లి వ్యయప్రయాసాలు పడేవారని, ఇర్కోడ్‌కే యూనియన్ బ్యాంకు రావడంతో అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గ సరిహద్దు వరకూ ఫోర్ లేన్ రహదారి చేసుకుంటున్నామని, మెదక్ రోడ్ నుంచి తిమ్మాపూర్ గ్రామం వంకూ బటర్ఫ్ లైట్లు వేస్తామన్నారు. అనంతరం 24 మంది



డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి చందారావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడు, పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వికాస్, ఎల్‌డీఎం సత్యజిత్, ఇర్కోడు బ్రాంచ్ మేనేజర్ అర్జున్ రావు, ఎంపీటీసీ బాబు, ఉపసర్పంచ్ స్వామి తదితరుల పాల్గొన్నారు.



సెల్ టవర్ ఎక్కిన జేఏసీ నాయకులు

నవతెలంగాణ-చేర్యాల

చారిత్మకంగా, రాజకీయంగా అన్ని అర్హతలున్న చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయా లని డిమాండ్ చేస్తూ జేఏసీ నాయకులు అందె అశోక్, తాడెం ప్రశాంత్, బోయిని మల్లేశం సెల్ టవర్ ఎక్కి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఆరేండ్లుగా చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయాలని అనేక ఉద్య మా లు చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. గత 29 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేపట్టి నిరసన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలోని చేర్యాల ప్రాంత ప్రజలు చేస్తున్న ఉద్యమాలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జిల్లాల పునర్విభజనలో చేర్యాల ప్రాంతం సిద్దిపేట జిల్లాలో కలవడంతో చేర్యాల ప్రాంత అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. లేనియెడల వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను తరిమికొట్టి రాజకీయంగా సమాధి కడతామన్నారు.

మేరా మట్టి.. మేరా దేశ్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జోగిపేట

బీజేపీ ఆధ్వర్యంలో నేడు(మంగళవారం) అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయం నుంచి చేపట్టనున్న మేరా మట్టి, మేరా దేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీజేపీ నేత పీ.బాబు మోహన్ అన్నారు. ఢిల్లీలో నిర్మించదలచిన అమర వీరుల ఉద్యానవనం కోసం ఈ కార్యక్రమం ద్వారా మట్టిని సేకరిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

మునిపల్లి ఎస్సైగా సురేష్



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి ఎస్సైగా సురేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మునిపల్లి ఇక్కడ పనిచేసిన రాజశేఖర్ పుల్కల్‌కు బదిలీపై వెళ్లా రు. ఆయన స్థానంలో కోహిర్ ఎస్సైగా పనిచేసిన సురేష్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైకి పోలీస్ సిబ్బంది ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

- నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- 13.55 లక్షల మంది ఓటర్లు...1594 పోలింగ్ కేంద్రాలు
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు
- 379 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు
- ఆయుధాలు స్వాధీనం చేయాలి
- విలేకర్ల సమావేశంలో కలెక్టర్ శరత్, ఎస్పీ రమణకుమార్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో 1355958 మంది ఓటర్లున్నారన్నారు. 1594 పోలింగ్ కేంద్రాల్ని గుర్తించామన్నారు. వీటిల్లో 379 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. మహిళా పురుష, థర్డ్ జెండర్ ఓటర్లతో పాటు యంగ్, యువ, వృద్ధ ఓటర్లను కూడా గుర్తించామన్నారు. 18 ఏళ్ల పైబడిన జనాభాకు అనుగుణంగా ఓటర్లుగా నమోదు అయ్యేలా చూశామన్నారు. వెయ్యి మంది ఓటర్లలో 985 మంది మహిళా ఓటర్లున్నారన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ప్రతి నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారితో పాటు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఫ్లైయింగ్ స్కాడ్స్‌తో పాటు ఈవీఎంలు, మీడియా, అభ్యర్థుల ఎన్నికల ప్రచార పరిశీలన, ప్రవర్తనా నియమావళి అమలు, ఏర్పాట్లు, బందోబస్తు కోసం ప్రత్యేకమైన అధికారులు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి ఐదు చొప్పున పోలింగ్ స్టేషన్లలో మహిళా అధికారులు, ఐదు యువ అధికారులు, ఒక పీడబ్ల్యూడీ అధికారి ఉండేట్లు చూశామన్నారు. 1594 పోలింగ్ స్టేషన్లకు గాను ఎక్కువ మొత్తంలో వెబ్‌కాస్టింగ్‌ను ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. గత ఎన్నికల్లో 10 శాతం లోపు పోలింగ్ నమోదు అయిన కేంద్రాల్ని గుర్తించి అక్కడ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేశామన్నారు. పారిశ్రామిక వాడల్లో ఓటర్ల నమోదు, పోలింగ్‌కు హాజరయ్యేలా అవగహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనల్ని విధిగా పాటించాలన్నారు. 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూం, కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు ఖాతాల్ని ప్రారంభించాలని, ఆ ఖాతా ద్వారానే ఎన్నికల వ్యయాల్ని చూపించాలన్నారు. ఆయా విభాగాల అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పనిచేయాలన్నారు. సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున అంతాటా అమలు చేయాలన్నారు. హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, ప్రచార సామాగ్రిని వెంటనే తొలగించాలన్నారు. ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో 7 చెక్‌పోస్టుల్ని ఏర్పాట్లు చేశామన్నారు. నిరంతర పర్యవేక్షణ ఉంచడం ద్వారా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి మద్యం, డబ్బు, ఇతర వస్తువుల్ని తరలించకుండా నిఘా పెట్టనున్నట్లు పేర్కొన్నారు. అక్రమంగా మద్యం, నగదు, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తరలించకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయుధాల్ని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, వెంకటేశ్వర్లు, డీఆర్ఓ నగేష్ పాల్గొన్నారు.

సీఎం ఇలాకాలో పేదోడి కన్నీటి గాథ

- 6 గంటల పాటు ఎండలో ఉన్నా స్పందించని అధికారులు
- 'డబుల్' ఇండ్ల కోసం పేదల కష్టాలు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ చిలికి చిలికి గాలి వానలాగా మారింది. గత మూడేండ్ల క్రితం కట్టించిన ఆర్అండ్ఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న వారిని ఖాళీ చేయించే ప్రక్రియ ఇంకా మొదలవకముందే.. గజ్వేల్ మున్సిపాల్టీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు పెట్టుకున్న వారికి ఇండ్లు అప్పజెప్పకపోవడం తీవ్ర గందరగోళానికి దారితీసింది. కాగా తమ పట్టాలు ఇచ్చి ఇల్లు చూపించాలని లబ్దిదారులు ఐఓసి బిల్డింగ్ వద్ద సోమవారం ఆందోళన చేశారు. అక్కడినుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి రోడ్డుపై బైఠాయించారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఏ అధికారి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఓట్ల కోసం వచ్చిన రాజకీయ నాయకులు తాము బాధలో ఉన్నప్పుడు ఎందుకు రారని ప్రశ్నించారు. తమ పట్టాలు తమకు కావాలని.. ప్రాణం పోయిన అక్కడి నుంచి కదలమని లబ్దిదారులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐఓసి ఆఫీస్‌కు వెళ్లి ఆర్డీవో, గడ అధికారికి వినతి పత్రాలు ఇవ్వాలనుకోగా.. అక్కడ సార్ లేడని.. పట్టా కాగితాలన్నీ మున్సిపల్ ఆఫీసులో ఉన్నాయని ఫోన్ ద్వారా తెలిపారన్నారు. దీంతో అక్కడి నుంచి శాంతి యుతంగా మున్సిపల్ ఆఫీసు దగ్గరకు వచ్చి పట్టాలు ఇవ్వాలని అడిగామని అయినప్పటికీ స్పందన లేకోపవడంతో.. అక్కడే 6గంటల పాటు కూర్చున్నామన్నారు. అయినప్పటికీ ఒక్క అధికారి



అక్కడకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంట్లో వాళ్ళు చనిపోతే కిరాయి ఇండ్లలో మృతదేహాన్ని వేయాల్సి వస్తోందని వాపోయారు. శవాన్ని రోడ్ మీద వేసుకొని కూర్చున్న ఘటనలూ ఉన్నాయని బోరున విలపించారు. కాబట్టి తమకు పట్టాలివ్వాలని వేడుకున్నారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా చేస్తే మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జక్కి యోద్దీన్ వచ్చి తమను మంత్రి దగ్గరకు తీసుకెళ్తామని హామీ ఇచ్చి వెళ్లారన్నారు. సీఎం ఇలాకాలో న్యాయానికి చోటు లేదని.. అందరితో పాటు డబల్ బెడ్ రూంల గురించి పోరాడుతున్న రామకోటి రామరాజును పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదన్నారు.

- లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు

నిరసన వ్యక్తం చేస్తున్న వారిని మున్సిపల్ చైర్మెన్ ఎన్.సి.రాజమౌళి, వైస్ చైర్మెన్ జక్కీద్దీన్ ప్రత్యక్షంగా కలిసి ఆందోళన చేయవద్దని నచ్చ చెప్పారు. ఎటువంటి అపోహలకు పోవొద్దని అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఇండ్ల పంపిణీలో జాప్యం జరుగుతున్నది వాస్తమే అన్నారు. టోకెన్‌లో పేరు వచ్చిన లబ్దిదారులకు త్వరగా పట్టాలు ఇచ్చేవిదంగా మున్సిపల్ పాలకవర్గం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ విషయాన్నీ మరొక్కసారి కలెక్టర్, మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్ళి త్వరగా న్యాయం అందేవిధంగా చూస్తామన్నారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి డబల్ బెడ్ రూం అర్హులు అపోహలకు గురి కావద్దన్నారు. వారి వెంట కౌన్సిలర్ పంబాల అర్చన శివ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
మంగళవారం | 10 అక్టోబర్ 2023 | www.navatelangana.com

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లోని కాకతీయ నగర్‌లో సీసీరోడ్ల పనులకు కార్పొరేటర్ పుష్ప నగేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత బస్తి దర్శన్ కార్యక్రమంలో భాగంగా కాకతీయ నగర్‌లో పర్యటించినప్పుడు కాలనీవాసులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. అందులో భాగంగా రూ.40 లక్షలలతో సీసీరోడ్ల నిర్మాణం చేపడుతున్నామ న్నారు. కాలనీలో ఉన్న సమస్యలను అంచలంచలుగా పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం కాలనీవాసులు కార్పొరేటర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేంద్ర బాబు, సంజీవ రెడ్డి, జిలాని, ప్రతాప్ రెడ్డి, సలాం, శంకర్ నాయక్, సీఎం మల్లేష్, రాములు, ఉమామహేశ్వర్, వెంకట్ రావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ-అమీన్‌పూర్

నియోజకవర్గంలో వడ్డెర కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీనపూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్‌లో ఏర్పాటు చేసిన వడ్డెర సంగం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. అమీనపూర్ మున్సి పల్ పరిధిలోని వడ్డెరల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటున్నామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముని స్పల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్ మల్లేష్, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు గూడెం నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యూసుఫ్, చంద్రశేఖర్, ఉపేందర్ రెడ్డి, జగదీష్, బాల రాజు, దాసు, కాలప్ప, వడ్డెర సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



వన్డే వరల్డ్ కప్ లైవ్‌కు వెళ్లిన గురుకులం విద్యార్థులు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన 28మంది గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులను సెక్రెటరీ ఆదేశాల మేరకు, ఐసీసీ వరల్డ్ కప్ లైవ్ మ్యాచ్ చూడడానికి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి తీసుకెళ్లినట్టు ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి అరుదైన అవకాశం కల్పించడం పట్ల ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు టికెట్లను సెక్రటరీ డాక్టర్ నవీన్ నికోలస్ అందించా రన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ మహేష్, క్యురేటర్ శ్రీనివాసులు పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.



జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా పల్లె సంజీవయ్య

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా పల్లె సంజీవయ్య సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక కార్యాల యంలో చైర్మెన్‌తో పాటు వైస్ చైర్మెన్ విక్రమ్ గౌడ్, డైరెక్టర్లుగా నాయికోటి అశోక్, నాగులపల్లి శ్రీహరి కప్పాడి శ్రీనివాస్, కునదొడ్డి శ్రీనివాస్, నేనవాత్ చాంప్లానాయక్, చాకలి వేణుగోపాల్, కలాలి కాళీదాస్‌గౌడ్, శేక్ తాజోద్దీన్, పి.సంతోషిణి, పద్మ లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, మార్కెట్ సెక్రటరీ సునిల్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లిఖార్జున్, నాగభూషణం, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, చాపల వెంకటేశం,సార శ్రీధర్, సారా శ్రీధర్, శంకర్, మహేష్ యాదవ్, నాగరాజు, దుర్గేష్, అనిల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ఇండ్ల పట్టాల పంపిణీలో అవకతకలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామంలో పేదలకు అందాల్సిన ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని.. అనర్హులకే ఇండ్లు వచ్చాయని ఆరోపిస్తూ పలువురు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అధికార పార్టీ నాయకులు వారి అనుచరులకు, ఒకే కుటుంబంలో ఇవ్వడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మిర్జాపూర్ (బి) సర్పంచ్ నిర్మలా జగన్నాథ్ రెడ్డి , ఎంపీటీసీ, గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ రాజిరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఇండ్ల స్థలం విషయంపై సమగ్ర సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు.



సంగారెడ్డిలో మేరా మట్టి.. మేరా దేశ్

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రధాని పిలుపుమేరకు మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణంలో బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ దుర్గామాత ఆలయం నుండి న్యూ బస్టాండ్ వరకు జాతీయ జెండాలు చేతబట్టి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే, మాణిక్ రావు హనుమంత్ రెడ్డి, పులిమామిడి రాజు, కొండాపురం జగన్ ,పాపయ్య శ్రీనివాస్, రవిశంకర్, అంబదాస్ వేమారెడ్డి ,మోహన్ రెడ్డి, నర్సారెడ్డి, పెంటా గౌడ్, మురళీధర్ రెడ్డి ,నాయి కోటి రమేష్, సుధాకర్, ఎల్లన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.



అందోల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాలులో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు దామోదర్ రాజనర్సింహ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, రేఖ ప్రవీణ్, డి.శంకర్, సురేష్, హరికృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని బుసారెడ్డిపల్లిలో సప్న శశి కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ ఆడబిడ్డ ముఖములో ఆనందం చూడాలనే ధ్యేయంతో బతుకమ్మ కానుకగా సీఎం కేసీఆర్ ప్రతీ ఆడ బిడ్డకు చీరలు అందజేస్తున్నారన్నారు.

మిషన్ భగీరథతో ఇంటింటికీ స్వచ్ఛ జలాలు

- అమీన్‌పూర్‌లో నీటి కష్టాలకు ఇక చెల్లు
- ఒకే రోజు 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు భారీ రిజర్వాయర్ల ప్రారంభం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 24 కాలనీల్లో ప్రతీ ఇంటికి శుద్ధి చేసిన రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు.. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో పది మిలియన్ లీటర్ల సామర్థ్యంతో 5 భారీ రిజర్వాయర్లు నిర్మించినట్టు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, బీరంగూడ గుట్టపైన రూ.22 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన మూడు రిజర్వాయర్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం చక్రపురి కాలనీలో ఐదు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, బంధం కొమ్ము నుండి అమీన్‌పూర్ వరకు రహదారి విస్తరణలో భాగంగా నాలుగు కోట్ల 80 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో చేపడుతున్న విద్యుత్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వాణి నగర్ కాలనీలో రూ.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న



యుజిడి మరియు సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనిషి బతికేందుకు అత్యంత అవసరమైన రక్షిత మంచినీటిని అందించేందుకు మిషన్ భగీరథ అనే మహత్తరమైన పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడు అయ్యాడన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం అమీన్‌పూర్ మున్సిపాలిటీని ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళికా బద్ధంగా మున్సిపల్ వ్యాప్తంగా ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా హెచ్ ఎండబ్ల్యు ఎస్, గ్రామీణ నీటిపారుదల శాఖ విభాగాల ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామన్నారు. పాఠశాలలు, అంగన్వాడీలు, కళాశాలలకు సైతం రక్షిత మంచినీరు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మంచినీటి పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న కాలనీలలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని లక్ష్యంతో చక్రపురి కాలనీలో ఐదు కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే సుమారు 20 కాలనీలకు పైగా ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందుబాటులోకి వస్తుందన్నారు. అమీన్పూర్ చెరువు కట్ట నుండి బంధం కొమ్ము మీదుగా చందానగర్ వరకు రహదారిని ప్రభుత్వం విస్తరిస్తోందని, ఇందుకు అనుగుణంగా విద్యుత్ పనుల కోసం ప్రభుత్వం ఇటీవల హెచ్ఎండిఏ నుండి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు. ఇందుకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే నవంబర్ చివరి వారంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం బీరంగూడ గోశాల ఎదుట.. విద్యా భారతి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన సరస్వతీ విద్యాపీఠం పాఠశాల భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాప న చేశారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, విద్యుత్ శాఖ డీఈ రమేష్ చంద్ర, హెచ్ఎండబ్లుఎస్ సీజీఎం శ్రీధర్, జీఎం నారాయణ, బీఆర్ఎస్ మున్సిపల్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



పలు సంఘాలకు భవనాల కేటాయింపు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని ఎస్‌టీయూ, టీపీటీఎఫ్, పీఆర్టీయూ, సీఐటీయూలకు ప్రతీ సంఘానికి రెండు గుంటల భూమిని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కేటాయించారు. ఈ మేరకు వాటికి సోమవారం భూమిపూజ కూడా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఐటీయూ శ్రామిక్ భవన్‌కు రూ.5 లక్షలు కేటాయించినట్టు తెలిపారు. అంతకు ముందు సీఐటీయూ నాయకులు ఎమ్మెల్యేకు టపాసులతో ఘన స్వాగతం పలికి.. సన్మానించారు. సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు అతివేల మాణిక్యం మాట్లాడుతూ.. సీఐటీయూ భవనానికి స్థలం, రూ.5 లక్షలు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రుబిన నజీబ్, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్, జెడ్పీటీసీ లక్ష్మీ బాయి రవీందర్ నాయక్, నాగాల్గిద్ద మండల ఎంపీపీ తనయుడు, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ రావు, సీఐటీయూ డివిజన్ కన్వీనర్ చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులునర్సింలు, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందజేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో విద్యుత్ ప్రమాదాల్లో పశు సంపదను కోల్పోయిన రైతులకు, మృతి చెందిన బాలుడి కుటుంబానికి విద్యుత్ శాఖ నుంచి మంజూరైన నష్టపరిహారం చెక్కులను సోమవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. జిన్నారం, గుమ్మడిదల, పటాన్‌చెరు మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన 13 బర్రెలు విద్యుత్ ప్రమాదంలో మరణించగా బర్రెకు రూ.40 వేల చొప్పున ఐదు లక్షల 20వేల రూపాయల నష్ట పరిహారాన్ని అందించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన రిషి అనే బాలుడి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, విద్యుత్ శాఖ డీఈ రమేష్ చంద్ర, ఏడి దుర్గాప్రసాద్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మురళి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ర్యాకల్ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు రూ.20 లక్షలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.25 లక్షలు, చల్లగిద్దతాండాలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.25 లక్షలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.35 లక్షల సీడీపీ నిధుల ద్వారా సీసీరోడ్డు, సీసీడ్రైన్‌తో పాటు గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. అలాగే తుర్కపల్లి గ్రామానికి ఎస్‌డీఎఫ్ రూ.20 లక్షలు, రూర్బన్ పథకం రూ.10 లక్షలు, డిజిటల్ తరగతుల కోసం రూ.10 లక్షలు, సైన్స్ ల్యాబ్‌ను రూ.7.5లక్షలతో నిర్మించి ప్రారంభించారు. అలాగే అన్ని గ్రామాల్లో బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశీల రమేశ్ చౌహాన్, ఎంపీపీ చాంది బాయి రామ్ చందర్ చౌహాన్, జెడ్పీటీసీ లక్ష్మీ బాయి రవీందర్ నాయక్, పార్టీ మండలాధ్యక్షుడు పరమేశ్వర్, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి





నవతెలంగాణ-సంగారెడ్డి,జోగిపేట,నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నదని.. వెంటనే విద్యారంగ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంగారెడ్డి, నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించగా.. జోగిపేటలో విద్యార్థులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, జోగిపేటలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, ఖేడ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.. సరైన సౌకర్యాలు లేకపోవడంతో సంక్షేమ వసతిగృహలు, గురుకుల, కేజీబీవీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచామని ప్రకటించినా.. అవి అమలు కావడం లేదన్నారు. గతేడాది నుంచి హస్టల్స్, మెస్ బిల్లులు కూడా పెండింగ్ ఉన్నాయన్నారు. గత నాలుగేళ్ల నుండి సుమారు రూ.5,177 కోట్ల స్కాలర్‌షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్‌మెంట్స్ పెండింగ్‌లో ఉన్నదని.. వెంటనే విడుదల చేయాలన్నారు. హస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఊసేలేదన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. విద్యారంగ సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు రజనీకాంత్, వాణి, నాయకులు శ్రీకాంత్, మహేష్, స్వప్న, శోభ, జోగిపేటలో ఎస్ఎఫ్ఐ నాయకులు, సంతోష, మంగను అఖిల, కవిత, స్వప్న, లక్ష్మి, మాధవి, అనుష, భార్గవి, మమత, నారాయణఖేడ్‌లో జిల్లా నాయకులు శ్రీనివాస్, డివిజన్ నాయకులు పవన్, సుధాకర్, కృష్ణ, ప్రవీణ్, ప్రశాంత్, రాజు, ప్రశాంత్ తదితరులు పల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే సొంతింటి కల సహకారం



నవతెలంగాణ-రాయికోడ్

బీఆర్ఎస్‌తోనే సొంతింటి కల సహకారం అవుతుందని స్థానిక జెడ్పీటీసీ మల్లికార్జున పాటిల్ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని గ్రామపంచాయతీ ఆవరణలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రిసైడింగ్ సర్టిఫికెట్లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అటు పిమ్మట తెలంగాణ మోడల్ స్కూల్ కాలేజ్ హస్టల్ భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులు క్రమశిక్షణతో వుండి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మమత అశోక్, డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ సిద్దన్న పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు భస్వరాజ్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మెన్ విఠల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, వరం వైస్ చైర్మెన్ తుక్కరం, సర్పంచ్ కేదార్నాథ్, ఉపసర్పంచ్ రామకృష్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రజనీ కుమారి, పంచాయతీ కార్యదర్శి గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో 'మార్చ్ ఫర్ మెంటల్ హెల్త్'

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'మార్చ్ ఫర్ మెంటల్ హెల్త్'ని నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గేష్ నందినీ నేతృత్వంలోని ఈ మార్చ్, జ్ఞానాన్ని మెరుగుపరచడం, అవగాహన పెంపొందించడం, మానసిక ఆరోగ్యాన్ని విశ్వవ్యాప్త మానవ హక్కుగా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రపంచ అవగాహన పెంచడానికి 1992 నుంచి ప్రతియేటా అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 'మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు' అనే ఇతివృత్తంతో వ్యక్తులు, సంఘాలు ఏకం కావడానికి, ప్రజలందరికీ మానసిక ఆరోగ్యం అత్యున్నత ప్రమాణంగా పేర్కొనడానికి ఇదో అవకాశంగా ఉపయోగపడు తుంది. జీఎస్ హెచ్ఎస్ అండర్-పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు గీతం ప్రాంగణం చుట్టూ మార్చ్ నిర్వహించారు. మానసిక ఆరోగ్యం గురించి అవగాహనను వ్యాప్తిచేయడం, మానసిక ఆరోగ్య ప్రమాదాల నుంచి వ్యక్తులను రక్షించడంపై దృష్టి సారించారు. మానవ శ్రేయస్సుకు మంచి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదిగా డాక్టర్ దుర్గేష్ నందినీ అభివర్ణించారు. దురదృష్టవశాత్తు, విశ్వవ్యాప్తంగా ఎనిమిది మంది వ్యక్తుల్లో ఒకరు మానసిక ఆరోగ్య పరిస్థితులలో జీవిస్తున్నారని, అది వారి శారీరక ఆరోగ్యం, శ్రేయస్సు, ఇతరులతో అనుబంధం, జీవనోపాధిపై ప్రభావం చూపుతోందని విచారం వెలిబుచ్చారు. ఇతర అధ్యాప కులు డాక్టర్ రితుమ ఓరుగంటి, డాక్టర్ నవ్య, డాక్టర్ శ్రేయ, డాక్టర్ శ్రీస్నిగ్ధ దిట్టకని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నిమ్జ్‌లో 2013 భూసేకరణ చట్టం ఉల్లంఘన

- 123 జీ.వోతో రైతులను మోసగించిన ప్రభుత్వం
- పట్టా రైతులతో సమానంగా అసైన్మెంట్ రైతులకు పరిహారం చెల్లించాలి
- నష్టం కలిగించిన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా పోరాటం : బాధిత రైతులు

నవతెలంగాణ-ఝరాసంగం

2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘించి 123జీ.వోలతో నిమ్జ్ రైతులను మోసగించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని.. పట్టా రైతులకు ఇచ్చినట్టు రూ.15 లక్షలు ఇవ్వకుంటే భూమిలోకి అనుమతించేది లేదని అసైన్మెంట్ రైతులు నిర్ణయించారు. తమకు నష్టం చేసిన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడుతామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో ఎల్గోయి, ముంగి, ముంగి తండా అసైన్మెంట్ భూమి రైతులు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బి.రాంచందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసైన్మెంట్ రైతులకు అన్యాయం చేసి.. వారి భూములను దౌర్జన్యంగా ప్రభుత్వం లాక్కుందని ఆరోపిం చారు. ఆ అన్యాయానికి వ్యతిరేకంగా గత 7 ఏండ్లుగా పోరా డుతున్నా.. న్యాయం చేయని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని రైతులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బలవంతంగా లాక్కున్న భూమ ులన్నిటికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా ప్రస్తుత మిస్తున్న రూ.15 లక్షలు ఎకరానికి ఇచ్చి, ఎకరానికి 120 గజాల ప్లాట్లు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. అందుకు అంగీకరిస్తేనే భూముల్లోకి రాణిస్తామని లేదంటే రానిచ్చే ముచ్చటే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శంకర్, యేసయ్య, నర్సిములు, సునీత, గోపాల్, సోనిబాయ్ పాల్గొన్నారు.



ఎంపీపీ సాయంతో పాఠశాలకు కొత్త హంగులు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మంత్రికుంట, కొర్లకుంట గ్రామాల్లోని ప్రైమరీ స్కూల్ బిల్డింగ్, కిచెన్‌షెడ్‌లకు ఎంపీపీ రవీందర్ గౌడ్ రూ.1,50,000 సొంత నిధులతో పెయింటింగ్, డ్రాయింగ్ చిత్రాలను వేయించడంతో పాఠశాలలకు కొత్త హంగులతో మెరిసిపోతున్నది. ఈ మేరకు ఎంపీపీ బృందాన్ని ఆయా పాఠశాలలు, స్థానికులు ఘనంగా సత్కరించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉండే ప్రైమరీ స్కూల్ బిల్డింగ్‌లలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు కోసం ప్రత్యేకంగా సాయం అందించినట్టు చెప్పారు. చదువులు ఆటలు పాటలు అన్ని రంగాల్లో విద్యార్థులు ఇష్టంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, రవి, వార్డ్ సభ్యులు అశోక్, అంగన్వాడీ టీచర్లు, కుమార్ నల్తూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు, అనిల్ మోహన్, మధు, అశోక్, రాజేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటే.. అరెస్టులా?

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, అలాగే వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులకు తెల్లవారుజామున ఐదు గంటల నుంచే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం అన్యాయమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి అన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశాల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వెళ్తుంటే అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం ఇది చాలా అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిచాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.



జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నాయికోటి అశోక్

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పట్టణానికి చెందిన నాయికోటి అశోక్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన తెలంగాణ ఉద్యమం నుంచి బీఆర్ఎస్‌లో కీలక నాయకుడిగా ముందుకు సాగుతున్నారు. పార్టీలో 11వ వార్డు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. వార్డులో పార్టీ బలోపేతా నికి ఎంతో కృషి చేస్తున్నారు. ముఖ్యంగా యువతను వార్డులో ఏకతాటిపైకి తీసుకురా వడంలో ఆయన కృషి మరువలే నిది. పార్టీ ఆయన సేవలను గుర్తించి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పదవిని కట్టబెట్టి ంది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. పాలకవర్గ నిర్ణ యం మేరకు మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

చెరువులో పడి మహిళ మృతి




నవతెలంగాణ-దౌల్తాబాద్

చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా గ్రామానికి చెందిన కొమ్ము రామవ్వ చిన్న కూతురు అనితగా గుర్తించారు. మృతురాలు గత కొంతకాలంగా భర్త కనకరాజు ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకొని అనితను మానసికంగా వేధించడంతో సంవత్సరం నుంచి అనిత తల్లిగారిల్లు అయిన దొమ్మాటలో పిల్లలతో జీవనం కొనసాగిస్తుంది. శనివారం రాత్రి నన్ను కాపురానికి తీసుకు వెళ్ళమని భర్తను చరవాణి ద్వారా అడిగిన ఫలితం లేకపోవడంతో చెరువులో పడి మృతి చెందినట్లు మృతురాలు తల్లి కొమ్ము రామవ్వ దరఖాస్తులో పేర్కొనగా ఆమె ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై చైతన్య కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని శవ పంచనామా నిమిత్తం కొరకై గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

నస్కల్ గ్రామంలో రోడ్డు కోసం ఇళ్ల కూల్చివేత

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఇళ్లను కూల్చివేసే కార్యక్రమం మొదలయ్యింది. గ్రామం నడి వీధిలో నుంచి రోడ్డు వెళ తున్నందున ఇళ్లను కూల్చేస్తున్నారు . గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం గ్రామస్తులంతా కూర్చొని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించాలని తీర్మానం చేయడంతో ఇంటి యజమానులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇండ్లను తొలగిస్తున్నారు. రోడ్డు వెడల్పుతో తుజాల్పూర్, బిబిపేట ,దోమకొండ ,కామారెడ్డికి సులభంగా ప్రయాణం చేయవచ్చు. గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గ్రామ పెద్ద మనుషులు కలిసి ఇండ్లను తొలగిస్తున్నారు.

నేడు సాలోజిపల్లిలో మీలాదున్నబీ జల్సా

నవతెలంగాణ-టేక్మాల్



టేక్మాల్ మండలంలోని సాలోజిపల్లి లో గ్రామంలో మంగళవారం నాడు సాయంత్రం మిలాద్ ఉన్ నబీ జల్సా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మజీద్ కమిటీ సదర్ మహమ్మద్ షాబుద్దీన్ ఖాద్రి తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొంటారని నాతే మై ఫీల్ సమ ఉంటుందన్నారు. రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్య అతిథులుగా టేక్మాల్ దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ షా నూరుల్లా హుసేని హసేని ఖాద్రి, సయ్యద్ యూసుఫ్ పాల్గొంటారన్నారు. కమిటీ నిర్వాహకులు సయ్యద్ రియాజ్ ఖాద్రి, మహ్మద్ ఇర్షద్, సుల్తాన్ , నసీరుద్దీన్, రియాజ్, సోహేల్, అమేర్, అదునాన్, అహ్మద్, మత పెద్దలు పాల్గొంటారని చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

దళిత వాడకు వీధిలైట్లు వేయాలి

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని నస్కల్ ఎక్స్ రోడ్డు నుంచి చిలకలమ్మ గుడి వరకు సీసీ రోడ్డు వేయడం జరిగింది. రోడ్డు వెంబడి స్తంభాలు కూడా వేశారు, లైట్లు ఏర్పాటు చేయాలని దళితులు వేడుకుంటున్నారు. ఈ రోడ్డు వెంబడి అసలు వీధిలైట్లే లేవని కొత్తగా లైట్లు వేసేలా తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. లైట్లు లేక చిమ్మన చీకటిగా ఉంటుందని రోడ్డు వెంబడి పాములు తేళ్ల సంచరిస్తుంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు, జిల్లా పంచాయతీరాజ్ అధికారులు వీధిలైట్లు వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలనీ దళితులు కోరుతున్నారు.

గాయపడిన దంపతులకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామానికి చెందిన దంపతులు బేగరి రవి నాగరాణి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి సోమవారం నిమ్స్ ఆస్పత్రిలో దంపతులు ఇద్దరినీ పరామర్శించారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో రూ, 1,25,000 ఎల్ వో సి చెక్కును నేరుగా అందజేశారు. కార్యక్రమంలో సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మండల యూత్ అధ్యక్షునిగా రవి

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల యూత్ అధ్యక్షులుగా అన్నం రవిని నియమిస్తున్నట్లు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. బి కొండాపూర్ సింగరాయకొండలో ఆదివారం జరిగిన యువగర్జన సభలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి అన్నం రవికి శాలువా కప్పి సన్మానించారు. అన్నం రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాగర్ హుస్సేన్, మహమ్మద్ అలీ, డిష్ రాజు, క్రాంతి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనంతో పాటు గ్రంథాలయ భవనం, బస్టాండులో నిర్మించిన మరుగుదొడ్లను, నర్సాపూర్ రాయరావ్ చెరువులో నిర్మించిన ధోబీఘాట్లను ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, నర్సాపూర్ కౌన్సిలర్ గోడ రాజేందర్ , కౌన్సిలర్ రామచంద్ర , కోఆప్షన్ మెంబర్ మన్సూర్, పి ఏ సి ఎస్ చైర్మన్ రాజు యాదవ్, మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, బిఆర్ఎస్ నాయకులు, పంబాల బిక్షపతి, నాగేష్ , ఆంజనేయులు గౌడ్, రమణ గౌడ్ పాల్గొన్నారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో అభ్యర్థుల గుండెల్లో గుబులు

నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఒక్కసారిగా అభ్యర్థుల గుండెల్లో గుబులు పుట్టుకొచ్చింది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు అంటూ ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టకూడదని ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో అధికార పార్టీలో ఒక్కసారిగా భయం పట్టుకుంది. ఎన్నికల నియమావళిలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలాంటి కార్యక్రమాలు చేయకూడదు. ఇంత తొందరలోనే ఎన్నికల షెడ్యూలు ప్రకటిస్తారని ప్రభుత్వం ఊహించలేకపోయింది. ప్రభుత్వము మండలంలో ఇంకా కొన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపేదలకు పంపిణీ చేయలేకపోయింది. కల్వకుంటలో , చల్మెడలో కట్టించిన డబుల్ బెడ్ రూములు వృధాగానే ఉన్నాయి. ఎప్పటినుంచో ఎదురుచూసిన ఆశావాహులకు నిరాశే ఎదురైంది.

రైతుకు రుణమాఫీ చెక్కు


నవతెలంగాణ- చేగుంట

సీఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేశారని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రైతు రంగంపేట నర్సింలుకు రుణమాఫీ చెక్కును రెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ మేకల పరమేష్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నరేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కోమండ్ల నారాయణరెడ్డి, నాయకులు మహమ్మద్ అలీ, బాల శివయ్య, డిష్ రాజు, యువత అధ్యక్షులు అన్నం రవి, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పట్టని సర్కారు

- వైయస్సార్ టీపీవీ రాష్ట్ర అధ్యక్షులు నరేష్

నవతెలంగాణ-టేక్మాల్



విద్యారంగంలో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా కేసీఆర్ ప్రభుత్వానికి ఎందుకు పట్టడం లేదని వైయస్సార్ టీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు టి.నరేష్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్ మాట్లాడుతూ అల్పాహారం అనే పథకం కేవలం ఎన్నికల కోసమేనన్నారు. అదేవిధంగా చాలా చోట్ల పాఠశాలలు, కళాశాలలు కూలి పోయే ప్రమాదం ఉన్నా ఎందుకు మరమ్మతులు చేయడం లేదన్నారు. విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించి చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలన్నారు. అల్లాదుర్గంను రెవెన్యూ డివిజన్ చేయాలన్నారు.

నష్టపోయిన రైతుకు రూ.35 వేల నష్టపరిహారం చెల్లించిన శక్తి ట్రేడర్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



అంకెన్ పల్లి గ్రామానికి చెందిన మన్నే చంద్రయ్య తన పొలంలో పత్తి వెయ్యగా శక్తి ట్రేడర్స్ నుంచి కొనుగోలు చేసిన గడ్డి మందుతో పత్తి పంట నష్టపోయాడు. తెలంగాణ మంజీరా రైతు సమైక్య పోరాటంతో దిగివచ్చిన శక్తి ట్రేడర్స్ రాజు నష్టపోయిన ప్రతి పంటకు రూ.35000 వేల నష్టపరిహారం చెల్లించారు. చంద్రయ్య రైతు సమైక్య సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంజీరా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, సంఘ సభ్యులు శంకర్, రవిశంకర్, భాను, జలీల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్

- ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు
- రంగంలోకి ఫ్లైయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్
- 24 గంటల్లోపు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు తొలగించాలి
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ- మెదక్



జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఎన్నికల కోడ్ అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజకీయ నాయకులు, శాసనసభ్యులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయరాదని సూచించారు. ప్రభుత్వ స్థలాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. మత సంబంధ ప్రదేశాల్లో ప్రచారాలు చేయవద్దన్నారు.ప్రభుత్వ స్థలాల్లో ఉన్న రాజకీయ నాయకుల, పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, పోస్టర్లు, కటౌట్లను 24 గంటల్లోపు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై మున్సిపల్, పంచాయతీ చట్టాల మేరకు కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎన్నికలు అయ్యేవరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ అతిథి గృహాలను ఎన్నికల యంత్రాంగం ఆధీనంలోనే ఉంచుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, తదితరమైనవి పకడ్బందీగా అవసరమైన బృందాలు రంగంలోకి దించుతామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, మూడు స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ పార్టీలు, పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలను రికార్డింగ్ చేయాలని సూచించారు. ఎక్కడైతే అక్రమ డబ్బు చెలామణి, మద్యం సరఫరా వంటివి జరుగుతున్నాయో గుర్తించి అక్కడకు ఈ టీం లను పంపించి వీడియో చిత్రీకరించాలని సూచించారు. ఎన్నికల్లో జరిగే అక్రమాలు, అవకతవకలు, మద్యం, డబ్బు పంపిణీ తదితర వాటిపై ప్రజలు ఫిర్యాదులు చేయడానికి సీ విజిల్ యాప్‌తో పాటు కంట్రోల్ రూం నం1950 ఏర్పాటు చేశామన్నారు. బతుకమ్మ చీరాల విషయంలో గతంలో ఈ స్కీమ్ లు ఉన్నాయి, ఎలాంటి ఇబ్బందులు ఉండవని, చీరాల పంపిణీ లో అధికారులు మాత్రమే పంపిణీ చేస్తారన్నారు. వాహనాల తనిఖీల్లో డబ్బులు దిరికినట్లైతే దానికి సంబంధించిన వివరాలు 7 రోజుల్లో చెప్పాలని, లేదంటే డబ్బులను ఏసీ కంట్రోల్ కి వెళ్తుందన్నారు.

జిల్లా సరిహద్దులో 5 చెక్ పోస్టులు:ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల నియామవళిని నిష్పక్షపాతంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పేర్కొన్నారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు పటిష్ట నిఘా పెట్టాలన్నారు. మద్యం, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హింసాత్మక ఘటనలు జరిగే ప్రాంతాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో రిటర్నింగ్ ఆఫీసర్ల పర్యవేక్షణ ఉంటుంది. ఎన్ఫోర్స్మెంట్స్ టీమ్ నియోజకవర్గంలో బృందాలుగా తనిఖీలు చేస్తారన్నారు. విడతలవారీగా 3 బృందాలు ఉదయం 8 గంటల నుంచి, మధ్యాహ్నం 2 గంటల వరకు, 2 గంటల నుంచి సాయంత్రం10 గంటల వరకు, రాత్రి 10గంటల నుండి ఉదయం 8 గంటల వరకు బృందాలు పర్యవేక్షణ చేస్తుంటారన్నారు. కొత్తగా యాప్ అందుబాటులో ఉంటుందని, ఎక్కడైనా సమస్యాత్మక ప్రాంతాలు, అనుకుంటే అక్కడే ఒక ఫొటో గాని, వీడియోగాని తీసి పంపిస్తే లొకేషన్‌తో సహా ఎలక్షన్ ఆఫీసర్లకు చేరుతుందన్నారు. ఎవరు పంపారు అనేది తెలియకుండా వివరాలు గోప్యంగా ఉంటుందన్నారు. ఆన్ లైన్ లో రాజకీయ పార్టీలు పర్మిషన్ తీసుకునే విదంగా అందుబాటులో ఉందన్నారు. వాహనాలు, హెలికాప్టర్, హెలిప్యాడ్, సౌండ్స్, ర్యాలీలు, సభలు, పెట్టుకోవడానికి సువిధ ఆన్ లైన్ అప్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అభివృధి పనులకు శంకుస్థాపన చేసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నార్సింగి



ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అనంతరం ప్రభుత్వం తరపున జరిగే కొత్త పనులకు ఆస్కారం ఉండదు. రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం మధ్యాహ్నం ప్రకటించనుండడంతో మండల నాయకులు ఆఘమేఘాల మీద పలు గ్రామాలలో నూతన పనులకు శంకుస్థాపనలు, గృహ లక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. మండల పరిధిలోని దుబ్బాక నియోజకవర్గం గ్రామాలైన నార్సింగిలో గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, నర్సంపల్లిలో సర్పంచ్ భారతమ్మ సత్యం, పెద్ద తాండాలో సర్పంచ్ చత్రియా నాయక్, వల్లూరు లో సర్పంచ్ అనందాస్ మహేశ్వరి, భీంరావు పల్లి లో సర్పంచ్ కాపు ఎల్లమ్మ ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాలలో ఎంపిపి చిందం సబిత రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు గృహ లక్ష్మి ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. మండల పరిధిలోని మెదక్ నియోజకవర్గ గ్రామాలలో వైస్ ఎంపిపి సుజాత శంకర్ పలు అభివృధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసి పనులకు శంకుస్థాపన చేశారు. జప్తీ శివనూర్ గ్రామంలో సర్పంచ్ షరీఫ్ షేక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మైనారిటీ, గొల్లకుర్మ ముదిరాజ్, ఎస్సీ లకు రెండు కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులకు శంకుస్థాపన చేశారు. సంకాపూర్ గ్రామంలో సర్పంచ్ సుజాత శ్రీనివాస్‌తో కలిసి ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. సంకపూర్ దర్గా తాండాలో సర్పంచ్ భూలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇస్మాయిల్ షా ఖాద్రీ దర్గా ఆవరణలో షేడ్ నిర్మాణం, గ్రామంలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు చిన్న తాండాలో సర్పంచ్ చత్రియా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్, గ్రామ యూత్ అధ్యక్షుడు జగన్‌లతో కలిసి ప్రాథమిక పాఠశాల లో కిచెన్ షేడ్ నిర్మాణం, ఎస్టీ కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం కొరకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, ఎంపిపి సబిత రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

మెస్ కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలి

- పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- పెమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా
- ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-మెదక్



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, గురుకుల, కెజిబివి, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచామని ప్రకటించినా అమలు కావడం లేదని గత సంవత్సరకాలం నుంచి హస్టల్స్ మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. గత నాలుగేళ్ల నుండి సుమారు రూ.5,177 కోట్లు స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదన్నారు. హాస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీల ఉసేలేదన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. పేద విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.5.177 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయం బర్స్ మెంట్స్ విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించి పెంచిన మెస్ ఛార్జీలు తక్షణమే అమలు చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కెజిబివి, సంక్షేమ వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని, గత సంవత్సర కాలంగా పెండింగ్ ఉన్న హాస్టల్స్ మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలన్నారు. దుప్పట్లు, యూనిఫామ్స్, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు అందించాలని తెలిపారు. రీపేర్లలో ఉన్న బాత్రూమ్, మరుగుదొడ్లు, కరెంటు మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్ జిల్లా నాయకులు భానుచందర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనపూర్



మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసి మెదక్ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయిన్ చెరువు,శమ్నాపూర్, సుల్తాన్ పూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం పథకాలను ప్రతి గ్రామంలో నిబద్ధతతో ప్రవేశపెడుతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని సూచించారు. నిధులు, నీళ్ళు, నియామకాలు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు ఉండేవని గుర్తు చేశారు. 24 గంటలు ఉచిత కరెంట్ రైతులకు మేలు జరుగుతుందని, అర్హులైన లబ్దిదారులకు పెన్షన్లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కష్టపడి పనిచేసే పార్టీని గుర్తించి ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ తరపున మరొకసారి అవకాశాన్ని ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి జిల్లా ఎంపీటీసీల పురం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ లు మంద శ్రీహరి, రేణుక రమేష్, లింగం, ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, ఎంపీటీసీ లు మంగ్య, రాజయ్య, ఉపసర్పంచ్ మోహన్ గౌడ్, పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి, పోచయ్య, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె దావఖానాలను ప్రారంభించిన అధికారులు, నాయకులు

- సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని చిట్కుల్, చిలపిచెడ్, ఫైజాబాద్ గ్రామాలలో రూ. 20 లక్షలతో ప్రభుత్వం పల్లె దావకానాలను నిర్మించారని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి తెలిపారు. సోమవారం ఎన్నికల కోడ్ రానుండడంతో తొందరతొందరగా పల్లె దవఖానాలను పాప్రారంభించినట్లు మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గా రెడ్డి మాట్లాడుతూ పల్లె దవఖానతో పల్లె ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆర్ఎంపి దవాఖానాలకు వెళ్లకుండా మెరుగైన వైద్యం పల్లె దవకాలలో అందుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వినోద, వైస్ ఎంపీపీ విశ్వంభస్వామి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి, చిట్కుల్ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఫైజాబాద్ సర్పంచ్ మనోహర, ఎంపీడీవో శశిప్రభ, ఎంపిటిసిల పోరం మండల అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, ఏపీవో శ్యామ్, కౌడిపల్లి పిహెచ్సి సూపర్వైజర్లు రాధాకృష్ణ, రమేష్, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-చేగుంట



సీఎం కేసీఆర్ పాలనలో నూతన గ్రామ పంచాయతీలకు పునరుద్ధరణ లభించిందని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండలంలోని పొలంపల్లి గ్రామంలో మంగళవారం నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని స్థానిక సర్పంచ్ ఎన్నెల్లి నిర్మల సత్యంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల అదనపు భవనాకి శంకుస్థాపన చేశారు. అలాగే విద్యార్థులతో పాఠశాలలో నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మంచి చదువుతోపాటు మంచి భోజనం కూడా అందిస్తుందని, మెనూతో కూడిన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఐలయ్య, లక్ష్మణ్, మాజీ సర్పంచ్ చౌడం నాగమణి సొసైటీ చైర్మన్ పరమేష్, గ్రామ కార్యదర్శి సురేష్, ప్రధానోపాధ్యాయులు సిద్దిరాములు, ఉపాధ్యాయులు సుమలత, భాగ్యమ్మ విద్యా కమిటీ చైర్మన్ సురేష్, అంగన్వాడీ కార్యకర్త మమత, గ్రామ రైతు సమన్వయ సమితి పులిమామిడి రాజు, స్థానిక నాయకులు చౌడం నర్సింలు , కుమ్మరి యాదగిరి, పులిమామిడి వెంకటేశం, యాట సిద్ధిరాములు, యెల్లా గౌడ్, సి.ఏ. రాజేశ్వరి ఆశా కార్యకర్త లక్ష్మీ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయా

నవతెలంగాణ- కొల్చారం



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన కొల్చారం పోలీస్టేషన్ పరిదిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై మహ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణంలోని కోలిగడ్డకు చెందిన టేక్మాల్ నరేష్ (32) అతని స్నేహితుడు బీమరి ఉదయ్ రాజ్ లు ఆదివారం ఏడుపాయల్లోని ఓ విందు వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకలు ముగించుకుని తిరుగు ప్రయాణంలో రాత్రి వేళ ద్విచక్ర వాహనంపై మెదక్ కు వెళ్తున్న క్రమంలో పోతంశెట్టిపల్లి శివారులోని జాతీయ రహదారి హనుమాన్ బండల్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు ఆకస్మత్తుగా అదుపు తప్పి ఢీకొట్టింది. దీంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో టేక్మాల్ నరేష్ మృతి చెందినట్లు తెలిపారు. మరో వ్యక్తి బీమరి ఉదయ్‌ని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. మృతుని తండ్రి టేక్మాల్ శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహ్మద్ గౌస్ తెలిపారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి



- డీఈఓ రాధా కిషన్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పాఠశాలలో విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన యు డైస్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని ఆయన అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు తప్పనిసరిగా సీస్ టెస్ట్ నిర్వహించాలని విద్యార్థులు రాసిన పరీక్షలలో తప్పొప్పులు గుర్తించి విద్యార్థులకు వివరించి సరిచేసేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను గుర్తించి దసరా పండుగ అనంతరం నిర్వహించే పరీక్షల కోసం విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు సంబంధించి యుడైస్ నమోదు ప్రక్రియ సరైన పద్ధతిలో చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుదర్శన మూర్తి. మండల నోడల్ అధికారి విజయకుమార్. ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ వెంకటేశం సుభాష్ విట్టల్ రామచంద్ర చారి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభా నైపుణ్యాన్ని గుర్తించాలి

- డీఈవో రాధా కిషన్


నవతెలంగాణ-పాపన్నపేట



విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి, ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ సూచించారు. సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలకు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉన్నతి, సీజ్ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాలు తెప్పించుకొని పరిశీలించారు., సీజ్ పరీక్షలు కాగానే జవాబు పత్రాలను విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్ సౌకర్యం ఉందా అంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్‌ను ఆరా తీశారు, అదేవిధంగా పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ వన్ పరీక్షలను తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. డిఇఓ వెంట ఏయంఓ సుదర్శన మూర్తి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పాఠశాల సిబ్బంది సిహెచ్ వెంకటేశం, చంద్రమోహన్, ప్రవీణ్, శశి కుమార్, వీరేశం నరేందర్, వేణుగోపాల్, యశోదా, సుకన్య, జరీనా జాకీర ఉన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు సోమవారం ఎంపీపీ జంగం శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని మాడిచేట్ పల్లి ఇసుక పైల తండా బద్దారం గొట్టిముక్కుల కమలాపురం జమ్మికుంట బూర్గుపల్లి చిలపల్లి కొత్తపేట్ జూకల్ రామోజీ పల్లి వీరోజీ పల్లి ఉత్తులూరు సంగారెడ్డి పేట్ తదితర గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ఎస్డిఎఫ్ ద్వారా మంజూరైన నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతుల. పేట ఈవో వెంకటరాములు. ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు కుంట్ల రాములు నరేష్ ఉదయశ్రీ సూర్యప్రకాష్ సరిత మల్లేశం శంకర్ గౌడ్ రవీందర్ పున్నయ్య చాకలి నారాయణ ప్రవీణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ టికెట్ ను వెంటనే ప్రకటించాలి

- లేకుంటే బిఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం

నవతెలంగాణ-నర్సాపూర్



ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి వెంటనే నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ టికెట్‌ను ప్రకటించాలని నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి ఎంపీటీసీ సంధ్యారాణి చత్రు నాయక్ అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు బీఆర్ఎస్ టికెట్‌ను ప్రకటించకపోవడం వల్ల నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆందోళన చెందుతున్నారన్నారు. దీంతో నర్సాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ టికెట్‌ను పెండింగ్‌లో పెట్టడం వల్ల నర్సాపూర్‌లో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బల పడుతుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని నర్సాపూర్ బిఆర్ఎస్ టికెట్‌ను వెంటనే ప్రకటించాలని, అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామన్నారు.

కాంగ్రెస్ సత్తా చూపిస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ సత్తా చూపిస్తామని, గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల నగారా మోగడంతో స్థానిక విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీకి ఎన్నికల భయం పట్టుకుందని గజ్వేల్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని స్థానాలను కాంగ్రెస్ కైవాసం చేసుకుంటున్నారని ఆయన తెలియజేశారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌ను కాంగ్రెస్ ఓడిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల చేసిందేమీ లేదన్నారు. 2014లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదు అంటే సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో ఏ స్థాయిలో వేరే చెప్పనక్కర్లేదన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆరు పథకాలతో ప్రజల ముందుకు వస్తుందని అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం ఖాయమన్నారు.

సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్ పనుల ప్రారంభం



నవతెలంగాణ- కొమురవెల్లి

మండలంలోని మర్రిముచ్చాల, గౌరయపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ తలారి కీర్తన ప్రారంభించారు. ఈసందర్భంగా మర్రిముచ్చాలలో రూ. 7 లక్షల డెబ్బై వెలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ , రూ. 8లక్షలతో సీసీ రోడ్లకు, గౌరయపల్లి లో రూ. 3 లక్షల తో సీసీ రోడ్డు కు ఒక లక్షతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మర్రిముచ్చాల సర్పంచ్ బోడుగాం పద్మ, గౌరయపల్లి సర్పంచ్ సద్ది కృష్ణారెడ్డి, జెడ్పిటిసి సిద్ధప్ప, ఎంపీటీసీ కొయ్యాడా రాజమణి శ్రీనివాస్, నాయకులు తలారి కిషన్, దండ్యాల లక్ష్మారెడ్డి, రఘువీరారెడ్డి, బొచ్చు మహేష్, నీల చంద్రం,వల్లాద్రి అంజిరెడ్డి, బొచ్చు కిషన్, కృష్ణారెడ్డి, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

ముచ్చటగా మూడోసారి ఎల్లమ్మతల్లి దయతో సీఎంగా కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ ఎంపి, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎల్లారెడ్డిపేట గ్రామంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కావాలని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసు పవిత్రమైతే ప్రకృతి, దైవం సహకరిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుంటే వరణుడు కరుణిస్తూ కరువు లేకుండా చూస్తున్నాడన్నారు. అమ్మవారి దయతో సీఎం కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అనంతరం ఎంపీ నిధుల ద్వారా ఎల్లారెడ్డిపేటలో నిర్మించనున్న గౌడ సంఘం భవనానికి ఎంపీ భూమి పూజ నిర్వహించారు. దుబ్బాక నియోజక వర్గ అభివృద్ధి, సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటనర్సింహారెడ్డి,



సొసైటీ చైర్మన్ కె .హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, కోఆప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, సర్పంచ్లు సిరినేని గోవర్ధన్ రెడ్డి, తొయేటి ఎల్లం, బొడ్డు నర్సింహులు, ఎంపీటీసీ వెల్పుల స్వామి, మార్కెట్, సొసైటీ వైస్ చైర్మన్లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి,



మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు నరేందర్ గౌడ్, బుర్ర నర్సింహులు గౌడ్, గంట రవీందర్, మొహినొద్దీన్, వెంకట్ గౌడ్, భాస్కర్, దేవునూరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు అన్నారు. సోమవారం వార్డులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. 19వ వార్డులో రూ. 20 లక్షల నిధులతో ఈ రోడ్డును వేస్తున్నట్లు వారు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా గజ్వేల్ పట్టణాభివృద్ధిని పట్టించుకోలేదని వారు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్డులు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి కృషితో వార్డు అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ తిరిగి అధికారంకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంపత్, డాక్టర్ శివకుమార్, శ్రీలత, గౌతీ సాయి, అనసూయ, సంధ్య, రాజు, హైదర్, బాబూలాల్, మహేష్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మెన్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తాటికొండ రాజయ్యను బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖజా ఆరిఫ్, బీఆర్ఎస్ మద్దూరు మండల నాయకులు నాంపల్లి చంద్రశేఖర్, పుట్ట వెంకటరమణ రెడ్డిలు, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను సోమవారం ఎంపీటీసీ ఎలికట్టె శివ శంకర్ గౌడ్‌తో కలిసి సర్పంచ్ కొండపాక బిక్షపతి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆశాల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-మద్దూరు

ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజస్వామికం అని ఆశా కార్యకర్తలు అన్నారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెక్రటేరియట్ ముట్టడికి సీఐటీయూ పిలుపునివ్వడంతో, మద్దూరు ఎస్సై షేక్ యూనస్ అహ్మద్ అలీ, ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈ జీఎస్ నిధులు రూ.12 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను సోమవారం సర్పంచ్ దినేష్ తివారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సిరెడ్డి, వార్డ్ సభ్యులు రాజు, పుష్ప, రేణుక, కిష్టయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కిష్టయ్య,నాయకులు బండారి సిద్దయ్య, శవల్ల రాజయ్య, కనకయ్య, ప్రసాద్, శ్రీశైలం, ప్రజలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయునికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం నాగపురి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎలికట్టె అయిలయ్య నాలుగు డిగ్రీలు, మూడు డిప్లమాలు, 12 పీజీలు పూర్తి చేశారు. ప్రధానంగా 12 పీజీలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు విశ్వవిద్యాలయాల నుండి పూర్తి చేసినందుకు వెబిక్ విశ్వవిద్యాలయం వారు ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో మాజీ ఎంపీ ప్రస్తుత టీ ఎస్ఐడిసీ చైర్మన్ వేణుగోపాల చారి, విశ్వవిద్యాలయం ప్రతినిధులు డాక్టర్ ఏ.వంశీకృష్ణ, డాక్టర్ ఏ.శ్రీనివాస్ చేతుల మీదుగా డాక్టరేట్ ను ప్రధానం చేశారు. డాక్టరేట్ అందుకున్న అయిలయ్య ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రామాలలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు: మద్దూరు మండలంలోని ధర్మారం, వల్లంపట్ల గ్రామాలలో సీసీ రోడ్డు పనులను సర్పంచులు ఊట్ల రవీందర్ రెడ్డి, ఆలేటి రజిత యాదగిరిలు ప్రారంభించారు, ఈ సందర్భంగా ధర్మారం గ్రామంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. వల్లంపట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. ఎంపీ ఖాజా మొయినుద్దీన్, ఎంపిటిసి సత్యకల, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, అశోక్ రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

రుణమాఫీ అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-నంగునూరు

రుణమాఫీ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పని చేస్తుందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్యలు తెలిపారు. సోమవారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో గల సిండికేట్ బ్యాంకు కెనరా బ్యాంక్‌లో విలీనం కావడం జరిగింది. కొన్ని సాంకేతిక కారణాల వలన సిండికేట్ బ్యాంక్‌లో ఖాతా కలిగిన రైతుల రుణమాఫీ ఆలస్యమైంది. త్వరలోనే బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడి మీ అందరికీ కొద్ది రోజుల్లోనే రైతు రుణమాఫీ అవుతుందని పేర్కొన్నారు.

కానిస్టేబుల్‌ను సన్మానించిన గ్రామ పంచాయతీ

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలం జేపీ తండా గ్రామానికి చెందిన మాలోతు సాహితీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. జడ్పీటీసీ ఉమా, ఎంపీటీసీ ఎద్ల జోత్స్న నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ బిక్షపతి నాయక్ తదితరులు సాహితీని అభినందించి సన్మానించారు. యువతీ యువకులకు ఆదర్శంగా నిలిచిన మాలోతు సాహితీకీ చిన్నతనంలోనే తండ్రి చనిపోగా తల్లి సహకారంతో చదివారు. మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ శిక్షణకు హాజరయ్యారు. ఉచిత పోలీస్ కానిస్టేబుల్ కోచింగ్‌లో చదివి ఉద్యోగం పొందినందుకు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పక్షాన సన్మానం చేశారు.

దొడ్డి కొమురయ్య విగ్రహానికి భూమి పూజ

నవతెలంగాణ-జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రంలో గల గాంధీ విగ్రహం వద్ద దొడ్డి కొమురయ్య విగ్రహానికి సోమవారం ఉదయం రాష్ట్ర ఫారెస్టు కార్పోరేషన్ ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా స్థానిక నాయకులతో కలసి భూమి పూజ చేశారు. దొడ్డి కొమురయ్య పోరాట ప్రతిమ గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్ పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, ఉపసర్పంచ్ మల్లేశం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దౌల్తాబాద్:మండల పరిధిలోని సురంపల్లి ఉప సర్పంచ్ బొల్లం స్వామి తండ్రి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడ్డుకున్న చేతులే.. హారతులు పడుతున్నాయి

- మత్స్యకార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం.
- మల్లన్న సాగర్‌లో చేప పిల్లలను విడుదల చేసిన ఎంపీ ప్రభాకర్ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట

మల్లన్న సాగర్ ప్రాజెక్టు వద్దంటూ.. ఆ రోజు అడ్డుకున్న చేతులే... ఈ రోజు గోదారమ్మకు హారతులు పడుతున్నాయని మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మల్లన్న సాగర్ ప్రాజెక్టులో మత్స్య శాఖ ద్వారా 27 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ నాడు ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తామంటే.. వీళ్లు ప్రాజెక్టులు కడతారా.. మనం చూస్తామా అంటూ శతవిధాలుగా అడ్డుకున్న చేతులే.. నేడు గోదారమ్మకు హారతులు పడుతుండటం మనం చూస్తున్నామని, ప్రజలు గమనిస్తున్నారన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరగకుండా చూడటానికి వందలాది కేసులు కోర్టుల్లో వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. ఆ నాడు తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని ఉద్యమ నాయకుడుగా కేసీఆర్ చెప్పారన్నారు. నేడు సీఎంగా చేసి చూపించడం గొప్ప విషయమన్నారు. సీఎం కేసీఆర్ జిల్లా వాసి కాబట్టి ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తిచేసుకోవడం, ఈప్రాంతంలో కాలువల ద్వారా నీళ్లు ఏరోజు వస్తాయా అని ఎదురు చూసిన రైతుల కళ నెరవేరిందన్నారు. భూగర్భ జలాలు తగ్గి పంటలు ఎండిపోతున్నా యని, మల్లన్న సాగర్ నీళ్లు వదిలి పంట పొలాలకు ప్రాణం పోయాలని ఇక్కడి ప్రాంత రైతులు కోరగా కూడవెల్లి వాగుకు నీటిని వదిలి జీవనదిగా మార్చుకున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు రాలేవంటున్న ప్రతిపక్ష నాయకులు కూడవెల్లి వాగులో పారుతున్న గోదావరి జలాలను చూసి మాట్లాడాలన్నారు. నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడే ప్రతిపక్ష నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. శుభమా అని కరువు ప్రాంతాల్లో గోదావరి జలాల ద్వారా సస్యశ్యామలం అవుతుంటే విమర్శలు చేయడం శోచనీయమన్నారు. ఆయా గ్రామాల్లోని మత్స్యకార్మికులం దరికీ సొసైటీలలో సభ్యత్వం అందించామని తెలిపారు.స్కిల్ పరీక్షలు అవసరం లేకుండానే 630 మందికి లైసెన్సులు అందించినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు.దేశంలోని తెలంగాణ మినహా ఇతర రాష్ట్రాలలో కుల వృత్తుల వారిని పట్టించు కున్న పాపాన పోలేదన్నారు. మల్లన్న సాగర్‌లో కోటి విలువైన చేప, రొయ్య పిల్లలను విడుదల చేశామన్నారు. భవిష్యత్తులో మల్లన్న సాగర్ ప్రాంతంలోనే చేపపిల్లల అభివృద్ధి కేంద్రంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు.ఎన్నికల వేళ వొచ్చి మాయమాటలు చెప్పే వారిని నమ్మవద్దన్నారు.

గోదారమ్మకు పూలు చల్లి పూజలు

ఈ సందర్భంగా మల్లన్న సాగర్‌లో గోదారమ్మకు ఎంపీ ప్రభాకర్ రెడ్డి పూలు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,



మార్కెట్ కమి టీ చైర్మన్ దోమల కొమురయ్య,మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, కోఆప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, సర్పంచ్లు సిరినేని గోవర్ధన్ రెడ్డి, తొయేటి ఎల్లం, బొడ్డు నర్సింహులు,ఎంపీటీసీ వెల్పుల స్వామి, మత్స్యశాఖ డైరెక్టర్లు వెంకటేషం, అక్కారం సత్తయ్య, సందీప్, మార్కెట్,సొసైటీ వైస్ చైర్మన్లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉల్లెంగుల సాయి కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్ నాయకులు కుంభం రఘోత్తంరెడ్డి, పాల లక్ష్మణ్ గౌడ్, చంద్రా రెడ్డి, మంగ నర్సింహులు, యాదగిరి, మల్లేశం, పాత్కుల వెంకటేషం, బక్క కనకయ్య, మెట్టు స్వామి, కోల కనకయ్య, బాలరాజు,శ్రీనివాస్, అనిల్, పరమేష్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపిక

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని ప్రజ్ఞాపూర్ సెంట్ మేరీ పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు సోమవారం జిల్లా సాఫ్ట్‌బాల్ సెలక్షన్‌లో భాగంగా పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని వివిధ ప్రాంత ల నుండి 60 బాలుర, బాలికలు సీనియర్ సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు సెలక్షన్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికల విభాగం నుంచి 18 మంది బాలికలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ జట్టు ఈనెల 15 ,16, 17 లలో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బాలికల సాస్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా బాలుర విభాగం నుంచి 18 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.



వీరు 19, 20, 21 తేదీలలో తూప్రాన్ లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర సాఫ్ట్బాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపిక పర్యవేక్షణలో జిల్లా సాఫ్ట్ బాల్ అధ్యక్షులు నేతి కైలాసం మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో గెలిచి సిద్దిపేట జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్బాల్ కార్యదర్శి రేణుక, సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ రాయప్ప, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, బాబు, నవీన్, రమేష్, తదితరులుపాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాయపోల్

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తాయని, అధికారులు ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా ముందుకు సాగాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావులు అన్నారు. సోమవారం రాయపోల్ మండలం ఎలుకల్, వడ్డేపల్లి, ముంగిసపల్లి, గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను వారు ప్రారంభించారు. అలాగే వడ్డేపల్లిలో మన ఊరు మనబడి పాఠశాలను ప్రారంభించారు. అనంతరం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పెద్ద ఆరేపల్లి, కొత్తపల్లి, అనాజిపూర్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ దేశంలోనే గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచులు కుమార్ శ్యామల, బచ్చు చంద్రశేఖర్, రమోళ్ళ స్వామి, శోభ, కర్ణాకర్, వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ



వెంకటయ్య పిఏసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకట నరసింహారెడ్డి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, సత్యనారాయణ గౌడ్, గణేష్, పాలరామ గౌడ్, తాడెం కృష్ణ, మల్లారెడ్డి, జాఫర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, మండల నాయకులు రాజా గౌడ్, ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, కృష్ణ బీఆర్ఎస్,బీజేపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎరుకల సాధికారత పథకాన్ని తెచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్

- బీఆర్ఎస్‌కు ఎరుకల సంఘం మద్దతు

నవతెలంగాణ- సిద్దిపేట

ఎరుకల కుల అభివృద్ధికి గౌరవ సీఎం కేసీఆర్ ఎరుకల సాధికారత పథకం ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఎరుకల కులస్తులు అభివృద్ధి గురించి సిద్దిపేటలో ఆత్మగౌరవంగా ఎరుకల భవనాన్ని నిర్మించారన్నారు. పందుల నిషేధం అనంతరం సిద్దిపేటలోని ఎరుకల కులస్తులకు ఎంతోమందికి ఉపాధిని కల్పించారని, తమ మద్దతు ఎల్లప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటుదన్నారు. సిద్దిపేట రూరల్ మండలం ఎరుకల సంఘం ప్రతినిధులు మంత్రి హరీష్ రావుని కలిసి, ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎరుకుల కులస్తులకు ఆత్మగౌరవంగా హైదరాబాద్ నగరంలో స్థలం కేటాయించి, భవనాన్ని నిర్మిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎరుకల సాధికారిత పథకాన్ని తెచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని, వచ్చే ఎన్నికలలో తమరిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని



ముక్తకంఠంతో నినదించారు. ఎరుకల సాధికారితతో ఎరుకల గౌరవాన్ని పెంచామని , మీరు అందించిన ప్రేమను ఆప్యాయతను ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకుంటామని మంత్రి హరీష్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ శ్రీహరి గౌడ్, బి ఆర్ ఎస్ సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షులు బండి శ్రీకాంత్, మాజీ పిఎస్‌సిఎస్ డైరెక్టర్ స్వామి, మండల ఎస్టీ సేల్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు రామచంద్రం, కనకయ్య, మహేష్, మల్లేశం, అంజయ్య, పోచయ్య, దేవయ్య, దుర్గయ్య, యాదగిరి, రాజ్ కుమార్, బిక్షపతి, రజినీకాంత్, మల్లయ్య, బాలయ్య, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

గృహాలక్ష్మి హామీ పత్రాలు అందజేసిన ఎఫ్‌డిసి చైర్మన్

నవతెలంగాణ-జగదేవపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహాలక్ష్మి పథకాన్ని పేదలకు అందించడం కోసం కృషి చేస్తోంద ఎఫ్డిసి ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. ఎవ్వరూ ఇల్లు కట్టుకోవాలనుకున్న వారికి రూ.3 లక్షలను బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. పేదోడి సొంతింటి కలను సాకారం చేస్తుంది అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను మళ్ళీ బారి మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్,



కొండపోచమ్మ ఆలయ ఛైర్మెన్ ఉపేందర్ రెడ్డి, ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, కో ఆప్షన్ ఎక్బాల్, ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, పిర్లపల్లీ సర్పంచ్ యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేశం, నాయకులు శ్రీను, గణేష్, కార్యదర్శి హరి ప్రసాద్, చట్లపల్లి ఉప సర్పంచ్ ఆజాం, రాజు, వెంకట్ రెడ్డి, శ్రీను, కనకయ్య, యూత్ నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్‌లో చేప పిల్లల విడుదల

నవతెలంగాణ-తొగుట

మండలంలోని తుక్కాపూర్ వద్ద మల్లన్న సాగర్ రిజర్వాయర్లో రూ. 27 లక్షల చేప పిల్లలను దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్‌రావు విడుదల చేశారు. సోమవారం అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో చేపల పెంపకంకై అవకాశం ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులు చేస్తున్న పోరాటం ఫలించిందన్నారు. ముంపు గ్రామాలతో పాటు ఈ ప్రాజెక్టులో నష్టపోయిన తొగుట మండల ముదిరాజ్ సోదరులకు కొత్త సొసైటీ నిర్మాణానికి అవకాశం ఇవ్వాలని గతంలో ప్రభుత్వాన్ని కోరారు. చివరికి తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ప్రాంతం ముదిరాజ్ సోదరులు, మత్స్యకారుల ఐక్యతకు ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసిందన్నారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాల సొసైటీ సభ్యులందరికీ గతంలో రద్దయిన సభ్యత్వని తిరిగి ఇవ్వాలన్నారు.



మల్లన్నసాగర్‌లో చేపలు పట్టడానికి మత్స్యకారులకు పూర్తి హక్కు ఇవ్వాలని కోరారు. అన్ని గ్రామాల సభ్యులకు తిరిగి సభ్యత్వం వచ్చే విధంగా చూడాలని సంబంధిత మత్స్యశాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

మంత్రి హరీష్ రావుకు పీఆర్‌టీయూ ప్రతినిధుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-సిద్దిపేట

లక్షల మంది ఉపాధ్యాయ, ఉద్యోగులు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం జీవో ఇప్పించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావుకు పీఆర్‌టీయూ పక్షాన ఆ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మంత్రిని వారు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి చొరవతో అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉపాధ్యాయ, ఉద్యోగులకు హెల్త్ కార్డు ద్వారా ఉచిత ట్రీట్ మెంట్ అందించే పథకానికి సంబంధించి జీవో వచ్చిందని అన్నారు. దీని మూలంగా ఉద్యోగ,



ఉపాధ్యాయులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు లక్కిరెడ్డి విజయ, ఆస లక్ష్మణ్, పురుమాండ్ల రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ ప్రధాన కార్యదర్శి అధికం పవన్ కుమార్, సిద్దిపేట అర్బన్ ప్రధాన కార్యదర్శి బెంజరం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు

ప్రతి ఆడబిడ్డకు కానుకగా బతుకమ్మ చీరలను సీఎం కేసీఆర్ అందజేయడం జరుగుతుందని జడ్పీటీసీ తడిసిన ఉమా అన్నారు. నంగునూరు మండలం జేపీ తండా, అప్పలాయ చెరువు గ్రామాల్లో ఆదివారం ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను గ్రామ సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో మహిళలు ఆత్మగౌరవంగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భిక్షపతి నాయక్, గట్టు మల్లవ్వ, ఎంపీటీసీ జ్యోత్స్న నరసింహ్మ రెడ్డి, గట్టు శ్రీనివాస్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్, యూత్ విద్యార్థి విభాగం అధ్యక్షులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామ శివారులోని శివాలి తండా నుంచి రామవరం, వరకు శివాలి తండా నుంచి కొండాపూర్ మల్లన్న గుట్ట తండా, వరకు గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రెండు కోట్ల నలభై లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. బీఆర్‌యస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లకావత్ రూప్ సింగ్ నాయక్ , సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, కొండాపూర్ గ్రామ సర్పంచ్ బాదావత్ రేణుక శ్రీనివాస్ నాయక్, రామవరం సర్పంచ్ వనపర్తి స్వప్న నరేషలతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు లకావత్ దేవేందర్ నాయక్



మాట్లాడుతూ ఈ రోడ్డు మంజూరు చేయుటకు సహకారం అందించిన మంత్రులు సత్యవతి రాథోడ్, హరీష్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య,వార్డు సభ్యులు దివ్య రమేష్, మాజీ సర్పంచ్ యాదగిరి, హరిలాల్ నాయక్, రెడ్యా నాయక్, కిషన్ నాయక్, రాజు నాయక్, లక్ష్మన్ నాయక్, వెంకటేష్ , సురేష్,హరి సింగ్ నాయక్,భీమా నాయక్ పాల్గొన్నారు

ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక దిగుబడులు



నవతెలంగాణ-చేర్యాల

ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఆయిల్ ఫామ్ రీసర్చ్ సైన్సిస్ట్ డాక్టర్ బి.ఎన్.రావు అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని రైతు వేదిక శివారులో గల శనిగరం మల్లేశం వ్యవసాయ క్షేత్రంలో సోమవారం రైతులకు ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బి. ఎన్. రావు మాట్లాడుతూ ఆయిల్ పంట సాగుకు తీసుకోవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యలు, భూమి, వాతావరణం, పురుగుల యాజమాన్యం, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ డీ ఏ రాధిక, జిల్లా హార్టికల్చర్ అధికారి సునీత, ఓ ఎస్ డీ చంద్ర మోహన్ రెడ్డి, జిల్లా ఆయిల్ ఫామ్ మేనేజర్ శంకర్ , చేర్యాల,కొమురవెల్లి వ్యవసాయ శాఖ అధికారులు అఫ్రోజ్, నరేష్, హార్టి కల్చర్ ఆఫీసర్ పండరి, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తుంది

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

ప్రజా సంక్షేమ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల షెడ్యూలు రావడంతో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దేనన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తిరిగి అధికారం తీసుకొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి విజయం సాధించి అధికార పగ్గాలు చేపడతారని ఆయన పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాలకు భవనాలతో పాటు ప్రత్యేక నిధిని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారన్నారు. గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

సిద్దిపేట మంత్రి క్యాంపు ఆఫీసు ముట్టడికి ఎస్ఎఫ్ఐ యత్నం

- అరెస్ట్ చేసిన పోలీసులు
- ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం :ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నదని, ప్రధానంగా సంక్షేమ వసతిగృహాలు, గురుకుల, కేజీబీవీ, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలు పరిష్కరించాలని మంత్రి క్యాంపు ఆఫీసు ముట్టడికి ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్ట్ చేశారని ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు. సోమవారం పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ మంత్రి క్యాంప్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచామని ప్రకటించినప్పటికీ అమలు కావడం లేదని, గత సంవత్సరకాలం నుంచి హాస్టల్స్ మెస్ బిల్లులు కూడా పెండింగ్ ఉన్నాయన్నారు. గత నాలుగేళ్ల నుంచి సుమారు రూ. 5,177 కోట్లు స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదని, హాస్టల్స్ విద్యార్థులకు కార్మోటిక్ ఛార్జీలు ఊసే లేదని, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేశారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీ, సంక్షేమ వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని, బాత్రూమ్, మరుగుదొడ్లు, కరెంటు మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ముందస్తుగా నిన్న ఎస్ఎఫ్ఐ నేతల అరెస్టు సరికాదన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ ,ఆముదాల రంజిత్ రెడ్డి, వివిధ మండలాల నాయకులు ఉన్నారు. ముట్టడి కార్యక్రమంలో జిల్లా సహాయకార్యదర్శి చెప్యాల సంతోష్, నాయకులు రాజేష్, హర్షద్, ప్రశాంత్, మధు, రాహుల్, రాజేష్, సాయి, రాకేష్, విజయ్, శ్రీకర్, రణదీర్, వరుణ్, సందీప్, విఙ్ఞేష్ ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



హెల్దీ సిద్ధిపేట పేరిట మన ఆరోగ్యం మన చేతుల్లోనే

- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ - సిద్దిపేట: హెల్దీ హార్ట్... హెల్దీ సిద్దిపేట పేరిట మన ఆరోగ్యం కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉన్నదని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో సిద్దిపేటలో సెల్ఫ్ ఆటోమేటిక్ బీపీ చెకప్ మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. పట్టణంలోని మోడ్రన్ బస్టాండులో బీపీ చెకప్ మిషన్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి మంత్రి హరీశ్‌రావు పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది ప్రజలు తాము బీపీతో బాధ పడుతున్నట్లు తెలియక సడన్ కార్డియాటిక్ స్ట్రోక్ వచ్చి ఆకస్మిక మృత్యువాత పడుతున్నారని, రక్తపోటు-బీపీ పరీక్ష చేయడంతో మీ ఆరోగ్యాన్ని, మీరే పరిరక్షించుకోవచ్చునన్నారు. మారిన జీవన శైలి విధానంలో దాదాపు 15 లక్షల మంది బ్రెయిన్ స్ట్రోక్, సడెన్ కార్డియాటిక్‌తో మృత్యువాత పడుతున్నారని, బీపీ పరీక్ష చేయడం ద్వారా మీ ఆరోగ్యం మీరే పరిరక్షించుకునే అవకాశం ఉంటుందన్నారు. దేశంలో ఇప్పటికే 24 శాతం మంది ప్రజలు రక్తపోటు-బీపీతో బాధపడుతున్నట్లు, ప్రజల ఆరోగ్యం కాపాడాలనే సదుద్దేశంతో బీపీ చెకప్ మిషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సెల్ఫ్ ఆటోమేటిక్ బీపీ చెకప్ మిషన్ ప్రారంభించినట్లు, దీనికి ఎవరి సాయం అవసరం లేదని, మీరే స్వయంగా చెక్ పరీక్ష చేసుకోవచ్చునని అవగాహన కల్పించారు. పట్టణంలోని జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలైన 6 చోట్ల మోడ్రన్ బస్టాండు, ఎక్స్ ప్రెస్ బస్టాండు, కోమటి చెరువు-డైనోసార్ పార్కు, రూబీ నెక్లెస్ రోడ్, సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేశామన్నారు. కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి కాశీనాథ్ పాల్గొన్నారు.



తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- జనగామ సబ్ డివిజన్ ఏఎస్పి అశోక్ కుమార్



నవతెలంగాణ-చేర్యాల

గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలు తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపాల జనగామ సబ్ డివిజన్ ఏఎస్పి పి.అశోక్ కుమార్ తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్‌లో సోమవారం చేర్యాల పోస్ట్‌మాస్టర్ కరికె ప్రసాద్ బాబు అధ్యక్షతన తపాల శాఖ సేవలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, ఎంపిటి నరేందర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పొదుపు, ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని, ప్రధానంగా వ్యవసాయ, గీతా కార్మికులు, హమాలీ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఈ పథకాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. పోస్టాఫీసులో సేవింగ్ బ్యాంక్ ఖాతా, రికరింగ్ డిపాజిట్ ఖాతా, టర్మ్ డిపాజిట్ ఖాతా, మహిళ సమ్మన్ సేవింగ్ సర్టిఫికేట్, కిసాన్ వికాస్ పత్రం గురించి ప్రధానంగా 10 సంవత్సరాలలోపు బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బాలికల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ప్రతి ఇంట్లో కేవలం సంవత్సరానికి రూ.399 లతో రూ.10 లక్షల బీమా సదుపాయం ఉందన్నారు. దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్లు భాస్కర్, సత్తయ్య, అరుణ్ కుమార్, పోస్టల్ సిబ్బంది మల్లారెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దామరకుంటలో కనువిప్పు కళా జాత



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాలలో గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాలకు అమ్మితే చర్యలు తప్పవని మర్కుక్ ఎస్ఐ శంకర్ అన్నారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో సిద్దిపేట పోలీసు కమిషనర్ అధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తమవిధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 83339 98699 సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని, నగదు పారితోషికం ఇస్తామన్నారు. వాట్సప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100, 112 లకు కాల్ చేయండని,తదితర అంశాలపై ఎల్ఈడి స్క్రీన్ వీడియో , ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీటీసి రాజబోయిన కృష్ణ యాదవ్, గ్రామ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, ఉపసర్పంచ్ అంజనేయులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్, పోలీసు కళాబృందం సభ్యులు బాల్ నర్స్, రాజు, రవీందర్, తిరుమల్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు మల్లేషం, గ్రామస్థులు, తదితరులున్నారు.

ముస్లిం మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-గజ్వేల్ : ముస్లిం మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో మహతి ఆడిటోరియంలో ముస్లిం మహిళలకు 400 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా తెలంగాణ ప్రభుత్వం ముస్లిం మహిళలకు జీవన ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేశామని గుర్తు చేశారు. ముస్లిం మహిళలు కుట్టు మిషన్ల ద్వారా జీవన ఉపాధిని సాధించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం సోదరులకు మంచి ప్రాధాన్యత ఇస్తే అన్ని సంక్షేమ పథకాలు పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా అన్ని సామాజిక వర్గాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నట్లు ఆయన చెప్పారు. నవంబర్ చివరి వారంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం 100 సీట్లకు పైగా సాధిస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మేరా, గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ సయ్యద్ మతిన్, నాయకులు విరాసత్ అలీ, కౌన్సిల్ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-దౌల్తాబాద్

భార్య కాపురానికి రాలేదని మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య సంఘటన మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ పట్టణానికి చెందిన పోషమైన శివ ప్రసాద్ (30) రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు వెంటనే కుటుంబ సభ్యులు గమనించి వైద్యం కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి దౌల్తాబాద్108 వాహనం ద్వారా తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు మృతుడికి గత ఏడు సంవత్సరాల క్రితం రాయపోలు మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన లావణ్యతో వివాహం జరిగింది. భార్యాభర్తలు కొత్తకాలంగా అన్యోన్యంగా జీవించారు. ఇటీవల మృతుడు మద్యానికి బానిసై భార్య లావణ్యను చిత్రహింసలు పెట్టడంతో లావణ్య పుట్టింటికి తిరిగి వెళ్లిపోయింది. భార్య వెళ్ళిపోయినప్పటి నుంచి శివప్రసాద్ మద్యానికి బానిసై ఆదివారం రాత్రి తన నివాసములో ఎవరు లేని సమయంలో అధికంగా మద్యం సేవించి దానిపై గడ్డి మందును తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు శివ ప్రసాద్‌ను గమనించి వైద్యం కోసం 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడి భార్య పోషమైన లావణ్య ఫిర్యాదు మేరకు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని శవ పంచనామా నిర్వహించారు.

బీఎస్పీ అధ్వర్యంలో కాన్షిరాం వర్ధంతి దినోత్సవం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ అధ్వర్యంలో బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షిరాం వర్ధంతి దినోత్సవం ఆదివారం నిర్వహించారు. బీఎస్పీ నాయకులతో కలిసి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం కాన్షిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. అనంతరం హైదరాబాద్ యందు నిర్వహిస్తున్న కాన్షిరాం వర్ధంతి సభకు బీఎస్పీ నాయకులు తరలివెళ్లారు. నియోజకవర్గ, మండల బీఎస్పీ నాయకులు హాజరయ్యారు.

ఈవీఎం గోడౌన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్





నవతెలంగాణ-కొండపాక

సాధారణ పరిశీలనలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ కొండపాక మండల కేంద్రంలో గల ఎలక్షన్ గోడౌన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల మధ్య తెరిచి గోడౌన్‌లో గల ఎన్నికల సామాగ్రిని పరిశీలించి అనంతరం మళ్లీ మూసివేసి సీల్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ పరిశీలనలో భాగంగా సోమవారం రాజకీయ పార్టీల సమక్షంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ మధ్య ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గోడౌన్ గదిని తెరిచి వాటిలో గల ఎలక్షన్ వివి ప్యాట్, బ్యాలెన్స్ యూనిట్, కంట్రోల్ యూనిట్‌లను పరిశీలించామన్నారు. అలాగే సీసీ కెమెరాను పరిశీలించి 24 గంటలు జాగ్రత్తగా పర్యవేక్షించాలని రక్షణగా ఉన్న పోలీస్ సిబ్బందిని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కనకయ్య, బీజేపీ ప్రతినిధి శ్రీనివాస్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో మరోసారి రఘున్నదే విజయం



నవతెలంగాణ-దుబ్బాక

ప్రశ్నించే గొంతుక, దుబ్బాక దార్శనికుడు ఎమ్మెల్యే రఘునందన్ రావు మరోసారి విజయం సాధిస్తారని, ఈ ఎన్నికల్లో రఘున్న ప్రభంజనం సృష్టిస్తాడని రగోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రఘునందన్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన అనతి కాలంలోనే నియోజకవర్గవ్యాప్తంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని స్పష్టం చేశారు. గతంలో దుబ్బాకను పట్టించుకున్న నాయకుడు లేడన్నారు. ఈ మూడేళ్లలో ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాకను అభివృద్ధిలో పరుగులు పెట్టించారన్నారు. ఏళ్ల తరబడి గుంతలతో ఉన్న రామక్క పేట-రగోత్తంపల్లి రోడ్డుకు ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రత్యేక కృషితో రూ.1.65 కోట్లతో నూతన రోడ్డును నిర్మించుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేట, గజ్వేల్ వలే దుబ్బాకకు నిధులు రాబట్టగలిగిన దమ్మున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు అని నొక్కి చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు వెంటే దుబ్బాక ప్రజలు ఉన్నారన్నారు. దుబ్బాక అభివృద్ధి పై ఎమ్మెల్యే రఘునందన్ రావుకు ఉన్న చిత్తశుద్ధి మరెవరికి లేదన్నారు.

అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ -గజ్వేల్

అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామంలో సర్పంచ్ దివ్య దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, హైమాస్ట్ లైట్, పౌర సేవ కేంద్రం ప్రారంభించారు. అనంతరం బిసి కమ్యూనిటీ భవనం నిర్మాణనికిగాను జెడ్పీటీసీ పంగ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధుతో కలిసి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించడం వల్ల పల్లెల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల పార్టీ అధ్యక్షుడు మొర్సు కరుణాకర్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్. బీఆర్ఎస్ నాయకులు లచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, శివకుమార్, అమృత రెడ్డి, కొమురయ్య , కిష్టారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కౌన్సిలర్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రాష్ట్రానికి ఆదర్శంగా నిలబడి ధ్యేయంగా సీఎం కేసీఆర్ కోట్ల నిధులు మంజూరు చేస్తున్నారని మూడవ వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు సోమవారం వార్డులో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. అండర్ డ్రైనేజ్, మిషన్ భగీరథ, సిసి రోడ్లు, లకు లక్షలు వేచించి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలన్నదే సీఎం కేసీఆర్ ఆశయమన్నారు. అందులో భాగంగా మూడో వార్డుకి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు చేయడం జరిగిందన్నారు. మూడవ వార్డ్ అధ్యక్షుడు శ్రీరామ్ మల్లేశం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ టౌన్ ఉపాధ్యక్షుడు కదుల్ల ఎల్లేశం, సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు కుర్ర మహేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కాటుకళ్యాణ్, పురాణం విజయ్, ఎక్కల దేవి బాలయ్య, తిగుల్ల శ్రీకాంత్,వార్డు మహిళలు, పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనుల ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి, వీరాపూర్, బెజ్జంకి క్రాసింగ్, తిమ్మాయిపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయం, వ్యాయామ వేదిక, నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభోత్సవం చేశారు.అనంతరం అయా గ్రామాల్లో అంబేద్కర్ భవనం, కుల సంఘాల భవనాలకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కవిత, ఏఎంసీ చైర్మన్ చంద్రకళ, అయా గ్రామాల సర్పంచులు బోయినిపల్లి నర్సింగ రావు, గన్నమనేని అనిత, టేకు తిరుపతి, కవ్వ లింగారెడ్డి, ఎంపీటీసీలు నల్లగొండ లక్ష్మి, ముక్కీస పద్మకొలిపాక రాజు, కొమిరే మల్లేశం, మండల బీఆర్ఎస్ నాయకులు, అయా గ్రామాల గ్రామస్తులు హజరయ్యారు.

గుండారంలో..

గుండారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ, మున్నూర్ కాపు సంఘ భవనం, మజీద్ ప్రహరీ గోడను ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కవిత, ఏఎంసీ చైర్మన్ చంద్రకళ, ఎంపీటీసీ ఎలుక లతతో కలిసి సర్పంచ్ శెట్టి లావణ్య ప్రారంభించారు.

దేవక్కపల్లిలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై సోమవారం మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ, నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి, పులి కృష్ణ, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మంకాల ప్రవీణ్, రంగోని రాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మర్కుక్ పాఠశాలను సందర్శించిన డీఈఓ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సోమవారం సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌తో కలిసి విద్యార్థులకు ఉదయం పూట అందించే అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అల్పాహారంగా ఉప్మా , టమాటో పచ్చడి లను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం తరగతులను, పాఠశాల పరిసరాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఉపాధ్యాయులు రమేష్, వందన, పద్మా రెడ్డి, నాగేశ్వరరావు, విద్యాధర్ రెడ్డి, శ్రీనివాసరావు, రమణారావు, సంతోష, రజిని , సిద్దయ్య , వెంకటేశ్వర్లు, భ్రమరాంబ, పీఈటి రజనీ, తదితరులున్నారు.

మంత్రి ఆశీర్వాదం తీసుకున్న జెడ్పీటీసీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండల జెడ్పీటీసీ పంగ మల్లేశం జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం మంత్రి హరీష్ రావు కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని మంత్రి అభినందించారు. అనంతరం మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ఆశీర్వాదాలు కూడా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు బెండ మధు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు రూ కోటి నిధులతో నిర్మించనున్న భవనానికి సోమవారం మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇండస్ట్రియల్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు సాకి బాలక్ష్మి-ఆనంద్, గ్యాదరి రవీందర్, వంగ రేణుక తిరుమల్ రెడ్డి, పట్టణ కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మాల సదర్ సంఘం కుల పెద్ద మనుషులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు రూ 65.80 కోట్లు మంజూరు.



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మతులకు రోడ్ల మెరుగుదలకు రూ.65.80 కోట్లు మంజూరు చేసినట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్.ను గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి రెండు లక్షల మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

చీరలు కాదు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి



నవతెలంగాణ-దుబ్బాక

చీరలు పంచడం కాదు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్ రావు ఇచ్చిన మాటలు ఏమయ్యాయని బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి ర్యాకం శ్రీరాములు ప్రశ్నించారు. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక రైతులకు రెండెడ్లు, నాగలి, నిరుద్యోగులకు భృతి, పరిశ్రమల స్థాపన, డిగ్రీ కళాశాలల ఏర్పాటు, రింగ్ రోడ్డు,రైలు వంటి వేలకోట్ల హామీలు ఇచ్చాడని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలిచి మూడేళ్లవుతున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయాడని విమర్శించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే దుబ్బాక ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ



నవతెలంగాణ-తొగుట

భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకుల ఐక్యత కోసం వారి ఆత్మ గౌరవ ప్రతీక ఐలమ్మ అన్నారు. రజాకార్లపై పోరాటం చేసిన మహా యోధురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, యాదయ్య, బాల్ నర్సు, యాదయ్య, యాదయ్య, నర్సయ్య, సత్తయ్య, నర్సయ్య యాదగిరి తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

బేగంపేట మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో కామర్స్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె. ప్రణీత పదోన్నతులలో భాగంగా బదిలీపై ఇటీవల చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టగా సోమవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నాగేందర్ రావు, అధ్యాపకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.